జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 1 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 297 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

ఆధారాలతో వీడియో రిలీజ్ చేసిన రష్యా
ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరించండి
ఉక్రెయిన్‌పై కీలక నిర్ణయం తీసుకున్న పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన వాల్దాయ్ లోని నివాసంపై, ఉక్రెయిన్ దాదాపు 91 డ్రోన్లతో దాడి

మిగతా12లో..

## హైదరాబాద్ నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యం

జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): పరిశుభ్రతలో హైదరాబాద్ మహానగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో పనిచేయనున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్‌ఎంసీ

మిగతా 2లో..



## న్యూఇయర్‌లో ప్రవేశించిన న్యూజిలాండ్

న్యూఢిల్లీ,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ప్రపంచం అంతా న్యూ ఇయర్ జోష్ కనిపిస్తోంది. కొత్త ఏడాది 2026కు స్వాగతం పలిచేందుకు ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కొన్ని దేశాలు న్యూ ఇయర్‌ను గ్రాండ్‌గా వెల్‌కమ్ చేశాయి. న్యూజిలాండ్‌లో కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. అక్లాండ్ బాణాసంచా వెలుగులతో నిండిపోయింది. ప్రతీసారి కొత్త సంవత్సరం వేడుకలు న్యూజిలాండ్‌లో జరుగుతాయని చాలా మంది భావిస్తుంటారు. అయితే, అది నిజం కాదు, న్యూజిలాండ్ కన్నా ముందే పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటీ ద్వీప దేశానికి ప్రపంచంలో అన్ని దేశాల కన్నా ముందే న్యూ ఇయర్ వస్తుంది.



## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే

మిగతా 2లో..

## యూరియా సరఫరాపై నిరంతర
# పర్యవేక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్‌పై దుష్ప్రచారం చేస్తూ తప్పుదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ



హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు

మిగతా 2లో..

## ఆగని యూరియా కష్టాలు

చల్లటి చలిలో క్యూలైన్లు



వరంగల్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది.



## ప్రళయ్ టెస్ట్ విజయవంతం

చాందీపూర్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): అత్యాధునిక టెక్నాలజీతో డీఆర్‌డీఓ రూపొందించిన రెండు ప్రళయ్ క్షిపణుల టెస్ట్-ఫైర్ విజయవంతమైనట్లు రక్షణ శాఖ బుధవారంనాడు తెలిపింది. ఒడిశా చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఉదయం 10.30 గంటలకు ఈ మిస్సైళ్లను ప్రయోగించారు. ఒకే లాంచర్ నుంచి వరుసగా వీటిని ప్రయోగించినట్టు రక్షణ శాఖ తెలిపింది. రక్షణ శాఖకు చెందిన పరిశోధన, అభివృద్ధి సంస్థ ఈ క్షిపణని అభివృద్ధి చేసింది. ఆపరేషనల్ కండిషన్ల కింద యూజర్ ఎవల్యూషన్ ట్రయిల్స్‌లో భాగంగా ప్రళయ్ క్షిపణులను ప్రయోగించినట్టు డీఆర్‌డీఓ ప్రకటనలో తెలిపింది. రెండు క్షిపణలు నిర్దేశిత మార్గంలో వెళ్లి లక్ష్యాలను చేరుకున్నట్టు పేర్కొంది. మిస్సైల్ లేట్ తుది దశ వెరిఫికేషన్ కూడా విజయవంతమైందని చెప్పింది.

## రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్..
# దేశ ప్రగతి మంత్రం

ఈ మంత్రాన్ని కచ్చితంగా అమలు చేయాల్సి ఉంది
'ప్రగతి' సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



దేశ అభివృద్ధికి 'రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్' అనే మంత్రాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ నొక్కి చెప్పారు. బుధవారం జరిగిన ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్వేదిక 50వ సమావేశం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగింది. ఈ మీటింగ్‌లో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, కేంద్ర ప్రభుత్వం కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు. గత దశాబ్ద కాలంలో ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా సుమారు రూ.85 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసినట్లు ఈ వెల్లడించారు. ప్రాజెక్టు రూపకల్పన నుంచి దాని పూర్తి స్థాయి అమలు వరకు ప్రతి దశలోనూ అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించాలని ప్రధాని స్పష్టం చేశారు. దీనివల్ల కాలయాపన

మిగతా 2లో..

## జాత్యహంకారం సమాజానికి పట్టిన
# అంటువ్యాధి

- ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కేటీఆర్ ఆవేదన
- కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం
- బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ మరియు

మిగతా 2లో..



# సంపాదకీయం

## ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు !

మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది. లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

## ఆస్తుల కోసమే కెసిఆర్ కుటుంబంలో పంచాయితీ

యాదాద్రి,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ఆస్తుల కోసమే బిఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఒక్క పైసా పని చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో నిర్మించతలపెట్టిన నూతన ఏటిసీకి ఆయన ఇవాళ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ సర్కార వ్యవస్థను నాశనం చేసిందని, ఇచ్చిన హామీలను కేసీఆర్ మర్చి పోయారని విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్న మంత్రి యువతకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక నైపుణ్యం, శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.3,622 కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఇందిరమ్మ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ఇప్పుడు మళ్లీ కొనసాగిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరి కీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. యంగ్ ఇండియా స్కూల్స్ పేదలకు వరంగా మారాయని, ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి గుర్తు చేశారు. రాసున్న రోజుల్లో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల అవుతాయని యువతకు భరోసా ఇచ్చారు. ఇకపోతే త్వరలో మరిన్ని అడ్వాన్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లు ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరులో ఐటీఐకు మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతంలో ఐటీఐ ఏర్పాటు కోసం భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించడం కోసం ఏటీసీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు కట్టిస్తోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామెల్ రూ.3622 కోట్ల నిధులు తెచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాడని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల కోసం ఒక్క పైసా కూడా ఖర్చుచేయకుండా వ్యవస్థని నాశనం చేశారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు.



## యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

మొదటిపేజీ తరువాయి..

అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఞాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

## రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. దేశ ప్రగతి మంత్రం

మొదటిపేజీ తరువాయి..

తగ్గడమే కాకుండా నాణ్యత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు వేగవంతమైన సేవలను అందించడానికి రాబోయే ఏళ్లలో 'ప్రగతి' ప్లాట్‌ఫామ్‌ను మరింత బలోపేతం చేయాలని ప్రధాని అన్నారు. సంస్కరణల జోరును కొనసాగించడానికి, పథకాల అమలును నిర్ధారించడానికి 'ప్రగతి' వేదిక అత్యంత అవసరమన్నారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అనేక ప్రాజెక్టులను ఈ వేదిక ద్వారా విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు. 'ప్రగతి' ప్లాట్‌ఫామ్ అనేది సహకార సమాఖ్య స్ఫూర్తికి ఒక అద్భుత నిదర్శనమని, ఇది వివిధ ప్రభుత్వ శాఖల మధ్య ఉండే అడ్డంకులను తొలగించి, సమన్వయంతో పనిచేసేలా చేస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ప్రగతి అంటే 'క్రియాశీల పాలన, సకాలంలో అమలు'. ప్రధాని కార్యాలయం, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు, రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కూడిన మూడు అంచెల వ్యవస్థ. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కేంద్రం చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ప్రధాని నేరుగా స్వయంగా పర్యవేక్షిస్తారు. 2015లో ప్రధాని మోదీ స్వయంగా ప్రగతి వేదికను ప్రారంభించారు. ఇది ప్రతి నెలా నాలుగో బుధవారం నిర్వహిస్తారు. దీనిలో ప్రధాని నేరుగా కేంద్ర కార్యదర్శులు, రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రాజెక్టుల పురోగతిని సమీక్షిస్తారు. అయితే బుధవారం నిర్వహించిన ప్రగతి సమావేశం 50వది కావడం గమనార్హం. దేశ ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. మహారాష్ట్రలో సరికొత్త 'గ్రీన్ ఫీల్డ్ కారిడార్' నిర్మాణానికి, ఒడిశాలో జాతీయ రహదారి విస్తరణకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాలు దేశ వృద్ధికి 'తదుపరి తరం మౌలిక సదుపాయాల కల్పన' అని ప్రధాని మోదీ అభివర్ణించారు.మహారాష్ట్రలోని నాసిక్, సోలాపూర్ మధ్య 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 'పీఎం గతిశక్తి' పథకంలో భాగంగా చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ఈ కారిడార్ వల్ల లాజిస్టిక్స్ రంగం పుంజుకోవడమే కాకుండా, భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తద్వారా ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఒడిశాలోని జాతీయ రహదారి NH-326 విస్తరణ, బలోపేతానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. ఇది రాష్ట్ర ప్రగతికి కొత్త ఊపునిస్తుందని ప్రధాని మోదీ ఎక్స్ (X) వేదికగా వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల గజపతి, రాయగడ, కోరాపుట్ జిల్లాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. ఈ రహదారి విస్తరణ ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, పర్యాటక, పారిశ్రామిక రంగాలు అభివృద్ధి చెందుతాయని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంటర్ మ్యాథ్స్‌లో ఇంటర్నల్స్

### వచ్చే ఏడాది నుంచి అమలుకు బోర్డు కసరత్తు

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ఇంటర్మీడియెట్ మ్యాథమెటిక్స్ పరీక్షల విధానం, సిలబస్‌లో ఇంటర్ బోర్డు భారీ మార్పులు చేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కొత్త లెక్క'లను అమలు చేయబోతోంది.



ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఇది మారనుంది. సీబీఎస్ఈ తరహాలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి థియరీ పరీక్షను 60 మార్కులకు కుదించనున్నారు. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్' కు కేటాయించనున్నారు. అంటే కాలేజీల చేతిలో ఈ 15 మార్కులు ఉండనున్నాయి. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్?లో మార్కులు వేస్తారు. దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ఒకేలా ఉంది. రెండు పేపర్లకు వచ్చే 150 మార్కులను శాతంగా తీసుకొని వంద మార్కులకు కుదించారు. ఇకపై ఈ విధానానికి చెక్ పడనున్నది. ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్‌ను వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాలు రూపొందించనున్నారు. కామర్స్ బ్యాక్ గ్రౌండ్ ఉండే ఎంఈసీ వాళ్లకు వారి స్జబెక్టులకు ఉపయోగపడేలా మ్యాథ్స్ సిలబస్ ను రూపొందించనున్నారు. అలాగే, పరీక్షల విధానంతో పాటు సిలబస్ లోనూ మార్పులు జరగనున్నాయి. ప్రస్తుతం మ్యాథ్స్ బీలోనే ఎక్కువ మంది ఫెయిల్ అవుతున్నారు. దీన్ని గమనించిన ఇంటర్ బోర్డు.. మ్యాథ్స్ బీ పాఠ్య పుస్తకంలోని కొన్ని కఠినమైన చాప్టర్లను మ్యాథ్స్ ఏలోకి మార్చాలని డిసైడ్ అయింది. ఈ మార్పులన్నీ వచ్చే విద్యా సంవత్సరం నుంచే పక్కాగా అమలు కానున్నాయి.

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

మొదటిపేజీ తరువాయి..

అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుందనడానికి(ఔనీస పజ్జీ÷తిబ।) ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు



చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు మరియు హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అపారెల్ పార్క్‌లో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటివరకు కొత్తగా ఒక్కటీ రాలేదని చెప్పారు. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తాము పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. సంక్రాంతి లోపు వర్కర్ టూ ఓనర్ పథకం లబ్దిదారులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్లతో అపారెల్ పార్క్ ఏర్పాటు చేసిది తామేనని గుర్తుచేశాఃరు. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని కేటీఆర్ విమర్శించారు.

## నగరంలో మొదలైన తనిఖీలు

### డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే పక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.

## గ్రామంలో పారిశుద్ధ్యానికి శ్రీకారం

### సర్పంచ్‌తో కలసి చీపురు పట్టిన జనం

హన్మకొండ,డిసెంబర్31(ప్రజాజ్యోతి): గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తూ గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు నడుం బిగించారు. ఊరంత చీపురు పట్టి వీధులు, రోడ్లు శుభ్రం చేసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో బుధవారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు ఊరంత ఊడ్చి, డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల అధికారులు సైతం భాగస్వాములై కదిలారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలు, సరికొత్త సంస్కరణలతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ రేణుక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, తహసీల్దార్ సదానందం, ఎంపీవో అఫ్జల్ పాషా, ఉపసర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఆరో ర్యాంకు సాధించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు పరిధి విస్తరించిన క్రమంలో 300 వార్డుల నుంచి రోజుకు 9 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు. చెత్త నిర్వహణకు కొత్త డంపింగ్ యార్డుల కోసం భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తామని వివరించారు. గ్రేటర్‌లో పారిశుద్ధ్యం సహా వివిధ అభివృద్ధి పనులు, పరిపాలన అంశాలపై సమగ్ర వివరాలు వెల్లడించిన ఆర్వీ



కర్ణన్.... వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. అందులో లక్ష మంది.. కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నట్టు గుర్తించామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్ను నేరుగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. నగరంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపర్చేందుకు పెండింగ్ లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని, హెచ్ సీటీ ప్రాజెక్టు కింద చేపట్టిన 32 ప్రాజెక్టులకు త్వరలోనే ప్రారంభిస్తామని ఆర్వీ కర్ణన్ ప్రకటించారు.

## పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

మొదటిపేజీ తరువాయి..

చేయడానికి ప్రయత్నించిందని ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు దీనికి సంబంధించిన ఓ వీడియోను బుధవారం రష్యా విడుదల చేసింది. అందులో రష్యా కూల్చేసిన ఉక్రెయిన్ డ్రోన్ దృశ్యాలు ఉన్నాయి. ఈ పరిణామం 2026లో ప్రారంభం కావాల్సిన శాంతి చర్చలపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది. మరోవైపు ఉక్రెయిన్ దాడితో రష్యా తన అణ్వాయుధ సామర్థ్యం కలిగిన ఒరేష్నిక్ క్షిపణులను ఇప్పటికే బెలారస్‌లో మోహరించింది. దీనితో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. అయితే ఇంతకు ముందు, రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. శాంతి చర్చలను దెబ్బతీయడానికే రష్యా ఇలాంటి కల్పిత కథలను సృష్టిస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకున్నారు. దాడి ప్రయత్నం గురించి పుతిన్‌తో స్వయంగా మాట్లాడారు. ఇది అత్యంత సున్నితమైన సమయం అని వ్యాఖ్యానించారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, గత ఆదివారం రాత్రి ఫ్లోరిడా వేదికగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ అయ్యారు. రష్యా – ఉక్రెయిన్ 20 పాయింట్ల శాంతి ఒప్పందంపై వారు చర్చించారు. ఆ తర్వాత కొద్దిగంటల్లోనే (ఆదివారం అర్ధరాత్రి – సోమవారం తెల్లవారుజామున) రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన ఓ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి జరిగింది.ఏదమైనా ఒకవేళ నిజంగానే పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడి చేసి ఉంటే, రష్యా – ఉక్రెయిన్ యుద్ధం రాబోయే రోజుల్లో తీవ్రరూపు దాల్చే అవకాశాలు ఉంటాయి. దీనివల్ల రష్యా – ఉక్రెయిన్ శాంతి ఒప్పందానికి అమెరికా చేస్తున్న కసరత్తుకు భంగం కలుగుతుంది. డ్రోన్ల దాడి జరగడానికి కొన్ని గంటల ముందే పుతిన్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌లో తాము ఆక్రమించుకున్న భూభాగాలను వదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లోని జఫోరిజియా ప్రాంతంపై పూర్తి పట్టును సాధించాలని రష్యా సాయుధ బలగాలను పుతిన్ ఆదేశించారు. తమ భూభాగాలను రష్యా వదిలితేనే, శాంతి ఒప్పందంపై చర్చిస్తామని ఉక్రెయిన్ వాదిస్తోంది. ఈనేపథ్యంలో తదుపరిగా ఏం జరుగుతుంది అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడికి యత్నించడాన్ని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఖండించింది. దీనివల్ల ప్రపంచ భద్రత, సుస్థిరతకు విఘాతం కలుగుతుందని తెలిపింది. ఈ విషయంలో రష్యా దేశం, రష్యా ప్రజలకు యూఏఈ విదేశాంగ శాఖ సంఘీభావాన్ని ప్రకటించింది. ప్రపంచ భద్రత, సుస్థిరతకు భంగం కలిగించేలా ఉండే ఏ హింసాత్మక చర్యనైనా తమ దేశం వ్యతిరేకించి తీరుతుందని తేల్చి చెప్పింది.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దళాలు డ్రోన్ దాడి చేశాయన్న వార్తలపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. శాంతి ప్రయత్నాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలను నివారించాలని అన్ని పక్షాలకు ప్రధాని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు శత్రుత్వాలను అంతం చేయడానికి, శాంతిని సాధించడానికి అత్యంత ఆచరణీయ మార్గాన్ని అందిస్తున్నాయని మోదీ గుర్తుచేశారు. ఈ శాంతి ప్రయత్నాలపైనే దృష్టి పెట్టాలని సంబంధిత వర్గాలకు మోదీ హితవు పలికారు. పుతిన్ నివాసంపై దాడిని ఖండిస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. ముఖ్యంగా శాంతి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో జరిగిన ఈ దాడి శాంతి, భద్రతలకు తీవ్ర బెదిరింపులు అని పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ అన్నారు. రష్యా ప్రభుత్వం, ప్రజలకు సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భారీ దాడులు చేస్తున్న రష్యా... తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్ కు చెందిన మరింత భూభాగాన్ని ఆక్రమించుకునే దిశగా అడుగులు వేస్తోంది.

# ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం





**జన్నారం,డిసెంబర్31(0ప్రజాజ్యోతి) :** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని జన్నారం మండలంలోని జన్నారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారినీ మల్యాల త్రిసంధ్య అన్నారు. బుధవారం ఉదయం జన్నారం మండలం జన్నారం క్లస్టర్ పరిధిలోని లింగయ్య పల్లి గ్రామంలో %శ్రీఖశ్రీఓ% (న్యాచురల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫామింగ్)పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, భూమి సారవంతంగా ఎండిపోకుండా ఉండడం, పర్యావరణాన్ని కాపాడడం వలన రైతులు అధిక లాభాలు పొందుతారని అన్నారు. అలాగే వరి పంటకు బదులు ఆయిల్ పామ్, పప్పు దినుసులు, మొక్కజొన్న వంటి పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగయ్యపల్లి సర్పంచ్ కొత్తపల్లి వనిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ పిండి నరేష్ కృషి సఖి జక్కుల రజిత, మరియు,వార్డు మెంబర్లు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ కోర్ టెక్ టీంలో ఉత్తమ ప్రతిభకు గుర్తింపు



- పోలీస్ ఐటీ టీం మరియు టెక్ టీం సిబ్బంది సేవలకుగాను
- ఏడిజి వి.వి.శ్రీనివాస రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు
- భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహం, అంకితభావంతో పనిచేయాలి
- జిల్లాకు మరింత పేరు తీసుకురావాలి
- జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల



**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా పోలీసు శాఖలో ఐటీ కోర్ మరియు టెక్ టీంలో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ, నైపుణ్యం మరియు నిబద్ధతను ప్రదర్శించిన డి.రామకృష్ణ, అజీజ్, రాజేశ్వర్ మరియు మహేందర్లు అందించిన సేవలకు గుర్తింపుగా హైదరాబాద్లో అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ వి.వి. శ్రీనివాస రావు గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ను కలిసి కృతజ్ఞతలు తెలియ జేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ పర్యవేక్షణ, డేటా నిర్వహణ మరియు ఆధునిక పోలీసింగ్కు అవసరమైన సాంకేతిక మద్దతు అందించడంలో ఈ సిబ్బంది కీలక పాత్ర పోషించారు. వారి కృషి వల్ల జిల్లా పోలీసు శాఖకు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు రావడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అవకాశం కలిగిందని ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహం, అంకితభావంతో పని చేస్తూ జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, ఇంకా ఎక్కువ ప్రశంసా పత్రాలు మరియు గుర్తింపులు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# భైంసాలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ





- ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భైంసా సబ్డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 9మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ వివాదాల పరిష్కారంలో షీ టీం పాత్ర ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదుల పై సమీక్ష :** ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనాకు వీడ్కోలు

- భైంసా ఏఎస్పీగా బదిలీ - సత్కరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల
- భవిష్యత్తులో మరింత ఉన్నత సేవలు అందించాలని ఎస్పీ ఆకాంక్ష




**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ ఏఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న రాజేష్ మీనా భైంసా ఏఎస్పీ గా బదిలీ అయిన సందర్భంగా, జిల్లా పోలీస్ నూతన క్వార్టర్స్ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రాజేష్ మీనా నిర్మల్ ఏఎస్పీగా అత్యంత నిబద్ధతతో, ప్రజలతో సాన్నిహిత్యంగా పనిచేశారు. భవిష్యత్తులో కూడా ఇదే క్రమంలో ఉత్తమ సేవలందించి పోలీసులు శాఖకు మరింత గౌరవం, మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. రాజేష్ మీనా మాట్లాడుతూ.. ఎస్పీ మేడం నాకు ఎంతో మార్గదర్శనం చేశారు. మేడమ్ వద్ద పనిచేయడం ద్వారా అనేక విలువైన విషయాలు నేర్చుకున్నాను. నేర్చుకున్న అనుభవాలను కొత్త బాధ్యతల్లోనూ కొనసాగించి, మరింత శ్రద్ధతో పనిచేస్తాను అని తెలిపారు. ఈ వీడుకోలు సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా,నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు ఉన్నారు.

## పూల బోకెలు శాలువాలు వద్దు

- సమాజానికి ఉపయోగపడే బహుమతిలే ముద్దు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి) :** శుభాకాంక్షలు తెలపడానికి వ చ్చే ప్రజలు, వివిధ శాఖల అధి కారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పూలబోకెలు, శా లువాలకు బదులుగా సమాజా నికి ఉపయోగపడే బహుమ తులు తో శుభాకాంక్షలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. నూ త న సంవత్సరం 2026 సంద ర్భంగా జిల్లా ప్రజలందరికీ జి ల్లా కలెక్టర్ రాజార్షి షా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేయడానికి తనను కలవ డానికి వచ్చే సందర్శకులకు జిల్లా యంత్రాంగం తరపున ఒ క వినూత్నమైన, సామాజిక బాధ్యతతో కూడిన విజ్ఞప్తి చే శారు.సాధారణంగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధు లు, ప్రముఖులను కలవడానికి వచ్చే వారు బొకేలు, శాలువా లు, స్వీట్లు తీసుకువచ్చే ఆన వాయితీ ఉందని, అయితే ఈ సారి ఆ సంప్రదాయానికి భి న్నంగా, సమాజానికి ప్రత్యక్షం గా ఉపయోగపడే విధంగా బ హుమతులు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. కమ్ విత్ బుక్ అనే నినాదంతో, నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలియ జేయడానికి వచ్చే వారు పిల్లల సాహిత్య పుస్తకాలను తీసుకు వచ్చి పాఠశాల గ్రంథాలయాల కు విరాళంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల విద్యా ర్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, పఠన అలవాటు మరింత బల పడుతుందని కలెక్టర్ తెలిపా రు.అలాగే బొకేలు, శాలువాల బదులు పేదలకు ఉపయోగ పడే వస్తువులను మాత్రమే బ హు మతులుగా తీసుకురా వా లని సూచించారు.దుప్పట్లు (బ్లాంకెట్స్), పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ సామగ్రి వంటివిఈ కార్యక్రమం ద్వారా సేకరించిన వస్తువుల ను జిల్లాలోని పేద ప్రజలకు, ని రుపేద విద్యార్థులకు పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్న ట్లు కలెక్టర్ వివరించారు.నూ తన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేయడానికి క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రతి ఒ క్కరిని కలవడంతో పాటు, వా రి శుభాకాంక్షలను సాదరంగా స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి) :** ప్రతి పౌరుడు భారత రాజ్యాం గం పట్ల అవగాహన కలిగి ఉం డాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక బొక్కల్గూడలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఆయ న పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు డప్పు చప్పుళ్ల తో ఘన స్వాగతం పలికి గ్రామ దేవతకు పూజలు నిర్వహించా రు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాని కి జిల్లా కలెక్టర్తో పాటు అధి కారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మా ట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రా జ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండాలని, అన్ని వర్గాల ప్రజలకు హక్కులు రాజ్యాంగం ద్వారానే లభిస్తున్నాయని తెలి పారు. విద్య ద్వారా గౌరవం ల భిస్తుందని, విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవరచు కోవాలని సూచించారు. ఆడపి ల్లలకు ఎలాంటి పరిమితులు విధించకుండా తల్లిదండ్రులు వారి విద్య, భవిష్యత్తుపై ప్రత్యే క శ్రద్ధ వహించాలని అన్నారు. సమాజంలో మద్యం, మత్తు ప దార్థాలకు అలవాటు పడి యు వత చెడి పోతున్నారని ఆందో ళన వ్యక్తం చేస్తూ, వాటిపై జి ల్లా యంత్రాంగం ద్వారా అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు.

ప్రతి ఒక్క రూ చట్టాన్ని గౌరవిస్తూ సేవాభా వంతో పనిచేయాలని, మంచి పనుల ద్వారా సమాజంలో చి రస్థాయిగా నిలవాలని సూచిం చారు. గుట్కా వంటి క్యాన్సర్ కారకమైన చెడు అలవాట్లను విడిచిపెట్టి, ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ కొత్త సంవత్సరం నుం డి మంచి తీర్మానాలు చేసుకో వాలని పిలుపునిచ్చారు. అ నంతరం వృద్ధులకు చేతికర్ర లు, మంకీ క్యాపులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ స్సీ కార్పొరేషన్ ఈడీ మనోహ ర్, అర్బన్ తహసీల్దార్ శ్రీనివా స్, ఎస్ఐ అశోక్, ఎంఈవో సో మయ్య, జిల్లా విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సభ్యులు శశి కాంత్, తోట విజయ్, సీనియ ర్ సిటిజన్స్ అసోసియేషన్ అ ధ్యక్షుడు దేవిదాస్, రెవెన్యూ సిబ్బంది ప్రకాష్, కాలనీ వాసు లు, అధికారులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, సామాజి క కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత జిల్లాగా తీర్చిది ద్దేందుకు ప్రతి ఒక్కరు భద్రతని యమాలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి) :** ప్రమాదరహిత జిల్లాగా తీర్చిది ద్దేందుకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మంది రంలో విద్యార్థులకు, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులకు ని ర్వహించిన రోడ్డు భద్రత అవ గాహన కార్యక్రమాలో అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సంక ల్పం తీసుకొని ప్రతి ఒక్కరు రో డ్డు భద్రత నియమాలు పాటిం చాలని అన్నారు. బైక్ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్, కార్ డ్రై వింగ్ లో సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ వాడకూడదని, డ్రింక్ అం డ్ డ్రైవ్ అస్సలు చేయకూడద ని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పా టించడం ద్వారా రోడ్డు ప్రమా దాలను నివారించవచ్చన్నారు. వస్తువుల కొనుగోలుకు పిల్లల ను వాహనాలు ఇచ్చి మార్కెట్ కి పంపవద్దని, 18 సంవత్సరా ల లోపు పిల్లలకు వాహనాల ను ఇవ్వొద్దని సూచించారు. ఉపాధ్యాయులకు, విద్యార్థు ల కు, ఆటో, పాఠశాల వాహనాల డ్రైవర్లుకు ప్రత్యేకంగా అవగా హన కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతుందని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ రాజేశ్వర్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఫాహిమ సుల్తానా, రంజిత్ కుమార్, రవాణా, వి ద్యాశాఖల అధికారులు, డ్రైవ ర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, తల్లిదండ్రులు, తదితరు లు పాల్గొన్నారు.

## సరండి కొత్త సర్పంచ్ సవతి ప్రేమ




**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మొదట్లోనే సవతి ప్రేమ చూపిస్తున్నట్లు కొంతమంది గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బుధవారం గ్రామంలో చెత్తాచెదారం కూరుకుపోయిన డ్రైనేజీ కాలువల్లో పూడికను సిబ్బందితో అధికారులు తొలగించారు. ఎస్సి కాలనీల్లోని మురికి కాలువలను సిబ్బంది శుభ్రపరచక పోవడంతో గ్రామస్తుల్లో అప్పుడే సర్పంచ్ సవతి ప్రేమ చూపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ నిలబెట్టిన వార్డు మెంబర్లు అందరూ ఓటమి పాలు అవ్వగా ఇండిపెండెంట్ గా నిలబడ్డా వారు వార్డు మెంబర్లు గా గెలుపొందారు..దీంతోనే సర్పంచ్ సవతి ప్రేమ చూపిస్తున్నారా అని పలువురిలో వ్యక్తం అవుతుంది. ఏదేమైనా నూతన సర్పంచ్ ఆదిలోనే సవతి ప్రేమ చూపించడం అభివృద్ధి పనుల్లో ఇంకెమవుతుందని గ్రామపంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొదట్లో గ్రామపంచాయతీల్లో ఉన్న మురికి కాలువలను ఒకే మాదిరిగానే సిబ్బంది శుభ్ర పరిచే వారని కాలనీ వాసులు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు కొత్త సర్పంచ్ కొత్తగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## బస్టాండ్ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



**కెరమెరి, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలో బస్టాండ్ సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో కనీసం సులభ్ కాంప్లెక్స్, బస్టాండ్ నీడ వంటి మౌలిక వసతులు లేకపోవడం వల్ల ప్రయాణికులు రోడ్డుపైనే బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో, రోజూ సుమారు 30 నుంచి 40 మంది ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు వర్షాకాలంలో నిలబడేందుకు కూడా సరైన స్థలం లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. కనీసం కూర్చోవడానికి కూడా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అదేవిధంగా బస్టాండ్ పరిసరాల్లో మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడం మహిళలకు మరింత ఇబ్బందికరంగా మారింది. ప్రయాణికులు హోటళ్ల ముందు, రోడ్డు పక్కన నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ నిర్మాణం, నీడ సౌకర్యం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## సుర్దాపూర్ అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్, ఉపసర్పంచ్కు ఘన సన్మానం



**కేరమేరి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** కేరమేరి మండల కేంద్రానికి చెందిన సుర్దాపూర్ గ్రామంలోని ముడవ అంగన్వాడి టీచర్ సెంటర్లో సుర్దాపూర్ గ్రామ సర్పంచ్ కుర్సెంగా రాదాబాయి, ఉపసర్పంచ్ బంనే సాగర్లను అంగన్వాడి టీచర్ బొజ్జుబాయి శాలువాతో మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాదాబాయి మాట్లాడుతూ, తనను సర్పంచ్గా ఎన్నుకొని గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. రాజకీయాలు కొత్తవైనా గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. గ్రామంలో మురికి కాలువలు, సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు స్వశక్తితో ఎదిగేలా తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిబి, తరుణ్ గౌడ్ ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సోమయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేయుచున్న తహశీల్దార్కు సన్మానం



**జన్నారం, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల తహశీల్దార్ గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేయుచున్న తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డి ని బుధవారం రోజున సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముఖ కమలాకర్, ఉద్యోగ ఉపాధ్యాయ రిటైర్డ్ సంఘం మండల నాయకులు గోపి సత్యనారాయణ, ఎల్ చందూలాల్ లు తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహసిల్దారుగా విధులు నిర్వహించిన రాజ మనోహర్ రెడ్డి అన్ని విధాలుగా జన్నారం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు.ఇప్పటివరకు ఎలాంటి మచ్చ లేని ఆయన పదవీ విరమణ అనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరారు.

## కెరమేరి సర్పంచ్ ఉప సర్పంచును ఘనంగా సన్మానించిన వ్యాపారస్తులు

**కెరమెరి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలోని ఇటీవల నూతనంగా ఎన్నికైన కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు ఉపసర్పంచ్ వగ్మారె,శ్రీకాంత్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కెరమేరి మండల కేంద్రంలో అసోసియేషన్ మరియు ప్రముఖ వ్యాపారస్తులు సన్మాన కార్యక్రమాలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ ను శాలువాలతో సన్మానించారు మిఠాయిలు తినిపించిన అనంతరము ఎల్లకాలం సంతోషంగా నవ్వుతూ ఉండాలని పనులు వేగవంతం అభివృద్ధి చేసి ముందుకు వెళ్లాలని శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ అన్ని వేళల ప్రజలు కు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని పరస్పర సహాయ సహకారాలు ఉండాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలోని ప్రముఖ వ్యాపారస్తులు యుసుప్, ఉపేందర్, రామారావు,ఎల్లప్ప, మధుకర్,జగన్, ఏజాజ్,పయ్యాజ్, శంకర్,గణేష్,రామకృష్ణ, వెంకటస్వామి,వాడే సుధాకర్ వికార్,పారిద్,నిషార్, తులసి, సుని త్,బాషీర్ మరియు కిరాణా అసోసియేషన్ సభ్యులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ సేవలకు గౌరవ వందనం

- పదవీ విరమణ పొందిన అధికారులను సన్మానించిన జిల్లా ఎస్పీ డి.జానకి

- నిబద్ధత, క్రమశిక్షణకు ప్రతీకలైన మీ సేవలు పోలీస్ శాఖకు గర్వకారణం ఎస్పీ వ్యాఖ్యలు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన అధికారులను జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీటీసీ జడ్చర్లలో విధులు నిర్వహించిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఎండి.నయీమ్ (41



సంవత్సరాలు 6 నెలల సేవ) మరియు హోంగార్డు ఆర్గనైజేషన్‌కు చెందిన ఎం.శివరాములు (హెచ్జీఓ–436)లను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అధికారులు సేవల కాలంలో ప్రదర్శించిన నిబద్ధత, క్రమశిక్షణ, నిజాయితీ పోలీస్ శాఖకు గర్వకారణమని అభినందించారు. వారి అనుభవం యువ సిబ్బందికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, కుటుంబంతో ఆనందంగా గడుపుతూ, సమాజహిత కార్యక్రమాల్లో కొనసాగాలని సూచించారు.

“ప్రజల భద్రత కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో చేసిన సేవల వల్లే జిల్లా శాంతిభద్రతలు బలోపేతమయ్యాయి. మీ సేవల పట్ల జిల్లా పోలీస్ శాఖ గర్విస్తోంది” అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్, డీటీసీ డీఎస్పీ గిరిబాబు, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, పోలీస్ సిబ్బంది మరియు పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన అధికారులు తమ సేవాకాలాన్ని స్మరించుకుంటూ పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త సంవత్సరంలో గ్రామ ప్రజలంతా క్షేమంగా ఉండాలని కోరిన సర్పంచ్ వెంకటేష్



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31: అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం జక్కిరెడ్డిపల్లి గ్రామ ప్రజలంతా 2026వ కొత్త సంవత్సరంలో మా గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందం, సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని నా హృదయపూర్వక కోరిక మీ గ్రామ సర్పంచ్ ఉప్పరి వెంకటేష్.

## వెంకటాపురం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ కె. శకుంతల చిన్న భీమన్న



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31: జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజా మండలం వెంకటాపురం గ్రామ ప్రజలకు 2026వ సంవత్సరం శుభాకాంక్షలు మన గ్రామ అభివృద్ధికి ఈ 2026వ సంవత్సరంలో మన గ్రామానికి మరింత అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను.ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు కలగాలని,యువతకు మంచి భవిష్యత్, రైతులకు మంచి పంటలు పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మీ అందరి సహకారం కొనసాగాలని కోరుకుంటూ మీ గ్రామ సర్పంచ్ కే. శకుంతల చిన్న భీమన్న.

## 2026వ సంవత్సరంలో మా గ్రామ ప్రజలంతా క్షేమంగా ఉండాలి సర్పంచ్ రమేష్



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31: అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం పల్లెపాడు గ్రామ ప్రజలందరూ కొత్త సంవత్సరంలో ఆరోగ్యం, శాంతి,సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలని అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. మీ గ్రామ సర్పంచ్ మాల రమేష్.

## విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి:సర్పంచ్ శిరీష రాజశేఖరరెడ్డి

గద్వాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి డివిజన్): గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు.పాఠశాలలో భోజనశాల ఏర్పాటు, నేలపై బండలు వేయడం,ఇతర మౌలిక సదుపాయాల మరమ్మత్తులు చేపట్టాలని విద్యార్థులు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో,ఈ సమస్యలను



త్వరితగతిన పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని వంట సిబ్బంది,ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి నర్సింహులు,ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి ,అంగన్‌వాడీ టీచర్ ప్రశాంతి,వార్డు సభ్యులు ఉప్పరి శివ,సవారీ,వెంకటేష్,గ్రామస్థులు అశోక్,కురువ నర్సింహులు,హంపయ్య, ప్రభాకర్, ప్రశాంత్, ఉల్వ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు అడ్డొచ్చిన మఖ్తల్ ను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

-అభివృద్ధికి అడ్డుపడడం కాదు కలిసి రండి

- రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి): 1000 కోట్లతో మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తుంటే సామాజిక మాధ్యమాలలో అభివృద్ధికి అడ్డంకులు కలిగించేందుకు ఎన్ని విమర్శలు చేసినా ఎవరు అడ్డొచ్చినా ఇప్పటికే తెచ్చిన వెయ్యి కోట్లే కాకుండా ఇంకా 500 కోట్లు తీసుకువచ్చి తాను అభివృద్ధి లేదని స్థానికులకే ఆవేదన ఉంటుందని. స్థానికేతరులకు ఉండదని మఖ్తల్ నియోజకవర్గం సిద్దిపేటల అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని అందుకు చేతులు కలిపేందుకు మక్తల్ అభివృద్ధిని కోరే అఖిలపక్ష నాయకులు చేతులు కలపకుండా విమర్శలతో కోర్టు కేసులతో సామాజిక మద్యంలో పోటు పోస్టులు పెట్టడం ఆవేదన కలిగిస్తుందని అయినా మఖ్తల్ ను కూడా తాగునీటి సమస్య లేకుండా యుద్ధ ప్రాతిపదికన నిర్లక్ష్యానికి గురైన సాయిబాబా త్రాగునీటి పథకాన్ని మళ్లీ అందుబాటులోకి తెచ్చి వేసవికాలంలో సైతం తాగునీటికి నియోజకవర్గం ప్రజలు ఇబ్బంది పడకుండా నిధులు మంజూరు చేశానని. మున్సపాలిటీలో ప్రతి గల్లీలో సిసి రోడ్లు. డ్రైనేజిలు.వీధి లైట్లు. ఏర్పాటు చేయాలన్నదే తన ఉద్దేశం అన్నారు. రాష్ట్రంలో ట్యాంక్ బండ్ల





పుట్టిన మట్టిని ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఉదయం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డులో 3 కోట్ల నగర్ అభివృద్ధి నిధులతో మఖ్తల్ – గుర్లపల్లి – వన్నాయికుంట రెండు లైన్ల సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైనేజీ నిర్మాణానికి రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కాలనీ నాయకులతో కలసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎన్నికల్లో గెలుపు పార్టీలుగా విడిపోయిన చేతులు మఖ్తల్ అభివృద్ధిలో ఆటంకం కలిగించకుండా తనతో చేతులు కలిపేందుకు సంక్షేయం ఎందుకని మంత్రి వాకిటి శ్రీహరి ఆవేదన పడ్డారు. పట్టణ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీలో మూడు కోట్లతో అంతర్గత సిసి రోడ్, డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గ సిద్దిపేట సిరిసిల్లా అభివృద్ధికి నిధులు తెచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు, ఇప్పటివరకు వెయ్యి కోట్లతో పలు అభివృద్ధి నిర్మాణ పనులు చేస్తున్నానని ముఖ్యంగా విద్య వైద్య పరంగా మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన అన్నారు. మఖ్తల్ నియోజకవర్గానికి కనెక్ట్ అయ్యే ఉన్న మార్గాల రోడ్లను తారు రోడ్లుగా తీర్చిదిద్దడం మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రానికి మండల కేంద్రం నుండి నియోజకవర్గానికి ప్రజలకు రాకపోకులకు రవాణా సౌకర్యం రోడ్డు మార్గం కలిపించడంతో అభివృద్ధి సాధ్యపడుతుందని. ప్రతి గ్రామంలో అన్ని వసతులతో పాఠశాలలను అన్ని వర్గాల విద్యార్థులకు కార్పొరేటర్ స్థాయిలో విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ . ఆధునిక వైద్యం కల్పించేందుకు 150 పడకల ఆసుపత్రి తగవులు తీర్చే కోర్టు,నియోజకవర్గంలో ఎక్కడ సుందరీకరణ కోసం కేటాయించిన నిధులను వాడుకోకుండా నిర్లక్ష్యం చేసింది ఒక మఖ్తల్ నియోజకవర్గమే అని. ఈ నిర్లక్ష్యాన్ని మన నియోజకవర్గానికి ప్రాతినిధ్య వహించిన నాయకులు చేసిన విషయాలను సామాజిక మాధ్యంలో ఎందుకు చర్చనియంగా తీసుకురారని ఆయన ప్రశ్నించారు. జాతీయ రహదారి మఖ్తల్ నియోజకవర్గం గుండా వెళ్తుందని ఈ జాతీయ రహదారి మార్గాన వెళ్లే దూర ప్రయాణికులకు విశ్రాంతి కల్పించేందుకు ట్యాంక్ బండ్ పై సుందరీ కరణ విశ్రాంతి భవనాలు అల్పాహార హోటళ్ళను దాదాపు పది కోట్లతో నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సూరేష్,కోళ్ల వెంకటేష్,శంషుద్దీన్,గణేష్,నరేందర్. అధికారులు మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్,ఇంజనీర్ నాగ శివ, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు మూడు దశాబ్దాల అంకిత సేవ:హెడ్ కానిస్టేబుల్ నిత్య పూజయ్యకు ఘన వీడ్కోలు

గద్వాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి): “మూడు దశాబ్దాల విధి నిబద్ధతకు ఘన వీడ్కోలు నిత్య పూజయ్య సేవలకు గౌరవం” లభించింది.పోలీస్ విభాగంలో విధి



నిబద్ధతకు,సేవా భావానికి ప్రతీకగా నిలిచిన హెడ్ కానిస్టేబుల్ పి.నిత్య పూజయ్య ఉద్యోగ విరమణతో గౌరవప్రదమైన అధ్యాయానికి ముగింపు పలికారు.1992 బ్యాచ్‌కు చెందిన నిత్య పూజయ్య పోలీస్ ప్రయాణం ఏ.ఆర్. పీసీగా ప్రారంభమై,యాభై ఏళ్లకు చేరువైన జీవితంలో మూడున్నర దశాబ్దాల పాటు శాఖకు అంకితమైనది.ట్రైనింగ్ లోనే షూటింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన పూజయ్యకు కెరియర్ ప్రారంభంలోనే ఏ.ఆర్. విభాగంలో 14 సంవత్సరాల పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అప్పటి జిల్లా ఎస్పీకి గన్ మెన్ గా విధులు నిర్వహిస్తూ క్రమశిక్షణ,కఠిన శ్రమతో తనదైన ముద్ర వేశారు.2005 జనవరిలో సివిల్ కన్వర్షన్ అనంతరం సివిల్ కానిస్టేబుల్‌గా దాదాపు 15 సంవత్సరాల పాటు కల్వకుర్తి,మల్దకల్,గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ లలో ప్రజల మధ్య విధులు నిర్వహిస్తూ,శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు.విధి నిబద్ధతకు,కఠిన సేవలకు గుర్తింపుగా ఉత్తమ కఠిన సేవా పథకంను పొంది,2022 మార్చిలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు.చివరిగా మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో సేవలందిస్తూ ఉద్యోగ విరమణ పొందారు.శాంతిభద్రతల కోసం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,వ్యక్తిగత కష్టాలను పక్కనపెట్టి ప్రజాసేవనే లక్ష్యంగా పని చేసిన నిత్య పూజయ్య గారి సేవలు,తన లైఫ్ ను,భార్య ఆరోగ్యం,పిల్లలు కెరియర్ ను బ్యాలెన్స్ చేసుకుంటూ ప్రజలలో మంచి పేరు తెచ్చుకొన్న విధానం రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ప్రశంసించారు.పోలీస్ శాఖకు ఆయన అందించిన నిస్వార్థ సేవలు జిల్లాలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.“పూజయ్య గారు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.”



## సోమశిలలో నూతన సంవత్సర వేడుకలపై యువత ఆసక్తి

నాగర్ కర్నూల్: డిసెంబర్ 31 ప్రజా జ్యోతి నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని కృష్ణానది ఒడ్డున ఉన్న సోమశిల నూతన సంవత్సరం వేడుకలకు సిద్ధమైంది.నూతన సంవత్సర వేడుకలకోసం భారీగా యువత తరలివచ్చే అవకాశం ఉండగా అదే స్థాయిలో మద్యం నిల్వలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ పర్యాటక శాఖ కాటేజీలను లీజుకు తీసుకున్న మృగవాని సంస్థ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేసింది.31వ, తేదీ రాత్రికి ప్రత్యేక న్యూఇయర్ వేడుకలకు ప్రణాళిక సిద్ధం చేసింది. మృగవాని రిసార్ట్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ ఏర్పాటు చేసి కాటేజీల ధరలు రూ.33,999 మరియు రూ.23,999గా నిర్ణయించగా అదనపువ్యక్తులకు రూ. 7,999 అదనపు ఛార్జ్ నిర్ణయించింది.అధిక ధర చెల్లించి బస చేసేవారు మితిమీరిన మద్యం సేవించే అవకాశం ఉన్నందున నల్లమల ప్రాంతం, కృష్ణా నది పరివాహక ప్రాంతాలలో గతంలో గంజాయి కేసులు నమోదైన దృష్ట్యా ఎక్సైజ్ శాఖ గతంలో గంజాయిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. యువత మత్తుపదార్థాలకు బానిసలవుతున్నారని ప్రజాసంఘాల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొత్త సంవత్సరం వేడుకల్లో గంజాయి,మద్యంతో పాటు అసాంఘిక కార్యకలాపాలుజరిగే అవకాశమందని ఆధ్యాత్మిక శోభ,దెబ్బతినకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర పర్యాటక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు కొల్లాపూర్ ప్రజల విజ్ఞప్తిచేస్తున్నారు.

## ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు

**-నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**-డిజే లు,సౌండ్ బాక్సలు పూర్తి నిషేధం**

**-ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని**

**-జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్**



నాగర్ కర్నూల్: డిసెంబర్ 31 ప్రజా జ్యోతి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సంగ్రామ్ అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,ర్యాష్ డ్రైవింగ్,బైక్ రేసింగ్,వీలింగ్ స్టంట్లను నిషేధం చేసామని,వాహనాలు నడుపుతూ రోడ్లపై కేకలు, అరుపులు,ఈలలు వేయరాదని,వాహనాల సైలెన్సర్లు తొలగించిన అధిక శబ్ద వాహనాలకు అనుమతి లేదని,డీజేలు,సౌండ్ బాక్సులకు పూర్తి నిషేధం విధించామని,శబ్ద కాలుష్యం సృష్టించే వారిపై కేసులు నమోదు చేస్తామని,టపాకాయలు కాల్చి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించరాదని రోడ్లపై కేకులు కట్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశముందని,భారీ జరిమానాలు, జైలు శిక్ష తప్పదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

## యూరియా దుర్వినియోగానికి చెక్

మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం బాదేపల్లి గ్రామంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం–2లో యూరియా సరఫరా, కొనుగోలు విధానాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం సంయుక్త సంచాలకులు మరియు జిల్లా నోడల్ అధికారి బాలు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ కలిసి బుధవారం



తనిఖీ చేశారు. యూరియా కొనుగోలు వివరాలు, బుకింగ్ ప్రక్రియపై రైతులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్న అధికారులు, యూరియా వినియోగంపై సరైన అవగాహన కల్పించారు. మొక్కల వద్ద యూరియా వేసిన తర్వాత మట్టి కప్పితే పంటకు మెరుగైన ప్రయోజనం ఉంటుందని, యూరియాను వృథా చేయకూడదని సూచించారు. అవసరానికి మించి యూరియా వాడరాదని రైతులకు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 17610 మంది రైతులు 52545 యూరియా బస్తాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నారని, అందులో 46193 బస్తాలు ఇప్పటికే కొనుగోలు చేసినట్టు అధికారులు తెలిపారు. ఇంకా 26220 యూరియా బస్తాలు యాప్‌లో కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా యాప్ ద్వారానే కొనుగోలు చేయాలని సూచించారు.

యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులు ఆధార్ కార్డు, పాట్టా పాస్ పుస్తకం తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి సేవలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని



మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్‌తో కలిసి స్వామివారి సన్నిధిలో లోక కల్యాణం, ప్రజా శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి అనంత కృపతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు నెలకొని, ఆరోగ్యం – ఐశ్వర్యం ప్రతి ఇంటా వెలుగు నింపాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో విద్య, వ్యవసాయం, ఉపాధి, మౌలిక సదుపాయాల రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించాలని స్వామివారి పాదాల దగ్గర మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు. శ్రీవారి దివ్య దర్శనం అనంతరం ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ, స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి మరింత బాధ్యతాయుతంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## మాత శిశు హాస్పిటల్‌లో బేటి జన్మోత్సవ కార్యక్రమం

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి): ఆడపిల్లల పట్ల సమాజ దృక్పథంలో సానుకూల మార్పు రావాల్సిన అవసరం ఉందని జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి అన్నారు. వనపర్తి జిల్లా మాత శిశు ఆసుపత్రిలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి



బచావో–బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బేటి జన్మోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆడ శిశువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను సన్మానించి, వారికి పండ్లు, బ్రెడ్, బేబీ టవల్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం బేటి బచావో–బేటి పడావో కార్యక్రమ లక్ష్యాలు, ఆడపిల్లల సంరక్షణ, విద్యా ప్రాముఖ్యతపై హాజరైన వారికి అవగాహన కల్పించారు. ఆడపిల్లల పట్ల సమాజ దృక్పథంలో సానుకూల మార్పు రావాల్సిన అవసరం ఉందని, బాలికల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని జిల్లా సంక్షేమ అధికారి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌ఈడబ్ల్యూ టీం సభ్యులు, ఆర్ఎంఓ, ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అలంపూర్,గద్వాల నియోజకవర్గ ప్రజలకు నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

-ప్రజా జ్యోతి రిపోర్టర్ గోపాల్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31: అలంపూర్ నియోజకవర్గం గద్వాల నియోజకవర్గం గ్రామాల



ప్రజలకు,నాయకులకు, అధికారులకు,పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ప్రతి ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా రిపోర్టర్లకు,ప్రజాసంఘ నాయకులకు ప్రతి డిపార్ట్మెంట్ వారికి 2026వ సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయు ఆరోగ్యాలతో ఆనందంతో సంతోషముతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇవే నా హృదయపూర్వకంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన అలంపూర్ కాన్సెన్స్ ప్రజాజ్యోతి రిపోర్టర్ గోపాల్.

# పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ములుగు జిల్లా ప్రకృతి అందాలు





- భక్తి - ఆనందం - ఆహ్లాదంతో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు
- పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ఏటూర్ నాగారం డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** ములుగు జిల్లా పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ఉందని, సహజ సిద్ధ ప్రకృతి అందాలు, భక్తి - ఆనందం - ఆహ్లాదం తో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు నెలవై ఉన్నాయని, ములుగు జిల్లా పర్యాటక అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్డ్ లైఫ్ లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ , తాడ్వాయి హాట్స్, రెండు సఫారీ వాహనాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడ్వాయి హాట్స్ ఆవరణలో ఉన్నటువంటి వివిధ జాతులకు చెందిన వృక్షాల గూర్చి, అరుదైన జాతుల వృక్షాల గురించి వాటి ప్రయోజనాల గురించి పూర్తి వివరాలను మంత్రి సీతక్క కు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ వివరించారు.

అనంతరం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి సధీర్ రామ్ నాథ్ కేకన్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి సఫారీ వాహనంలో తాడ్వాయి వైల్డ్ లైఫ్ రేంజ్ సుమారు 7 కిలోమీటర్ల మేర పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్డ్ లైఫ్ లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ లోని తాడ్వాయి హాట్స్ ను ఆధునీకరణంగా సుందరీకరించి ప్రకృతి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు.

తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ పరిధిలోని తాడ్వాయి మండల కేంద్రంలో జాతీయ రహదారికి పక్కన 6 హాట్స్‌ను, 18 కిలోమీటర్ల మేర సఫారీ చేయడానికి 2 సఫారీ వాహనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లా పేరు చెప్పగానే ఎంతోమంది పర్యాటకులకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని భక్తితో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు గుర్తుకు వస్తాయని అన్నారు.

పర్యాటకులు భక్తులు ములుగు ప్రాంతానికి రావడంతోనే ఆది దేవత ఘట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రపంచ పర్యాటకులను సైతం ఆకట్టుకుంటుందని, రామప్ప సరస్సు మధ్యగల ద్వీపకల్పం లో నూతనంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని త్వరలోనే పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రకృతి సహజ సిద్ధంగా కొండల మధ్య కాకతీయులు నిర్మించిన లక్నవరం సరస్సు ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంటుందని, వచ్చే పర్యాటకులకు మరింత సౌకర్యాలు కల్పించే విధంగా సరస్సు మధ్యలో కాటేజీలను నిర్మించడం జరిగిందని, ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కూడా ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే జాతరకు భక్తులు విచ్చేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. పసర తాడ్వాయి జాతీయ రహదారి నుంచి మూడు కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో ఇసుక తిన్నెలు కలిగిన బ్లాక్ బెర్రీ ఐలాండ్ ను మరల పునః ప్రారంభించడం జరిగిందని ఇక్కడికి వచ్చే పర్యాటకులకు నైట్ క్యాంప్ విడిది కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆయుర్వేద మూలికలు కలిగిన ప్రాంతంగా పేరు పొందిందని, తెలంగాణ నయాగరా బొగత వాటర్ ఫాల్స్ చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రదేశాలను వీక్షించడానికి వచ్చే పర్యాటకులకు భక్తులకు ప్రకృతి సహజసిద్ధమైన పర్యాటక ప్రదేశాలు స్వచ్ఛమైన గాలి లభ్యం అవుతుందని, చాలామంది సెలవు దినాలలో సుదూర ప్రాంతాలలో ఉన్నటువంటి పర్యాటక ప్రదేశాలను చూడటానికి వెళుతుంటారని హైదరాబాద్ కేంద్రానికి సుమారు 250 కిలోమీటర్లు, హనుమకొండ కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లాలోని పర్యటక ప్రాంతాలను చూడటానికి విచ్చేయాలని కోరారు. వారందరికీ సాదర ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ ఎఫ్డిఓ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి



**ఆత్మకూరు, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** మేడారం తరువాత రెండవ అతి పెద్ద జాతరగా పేరున్న అగ్రంపహాడు జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రానున్న తరుణంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి జాతర విజయవంతం చేయాలని పరకాల

## అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం నందు జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతర విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు



పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయడం దేవాలయ జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు మరియు అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటం నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు,108 వాహనం అదుబాటులో ఉంచుట, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని, శానిటేషన్, జాతరకు వచ్చే అన్ని లింకు రోడ్ల మరమ్మతు, తదితర అంశాలపై చర్చించారు.

# నిధులు బారెడు.. అభివృద్ధి జానెడు!

- పరకాల నిధులను దుబారా చేస్తున్న పాలకులు - పరకాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
- డా. కాళీ ప్రసాద్, డా. సిరంగి సంతోష్ కుమార్




**పరకాల, డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి) :** పరకాలకు వచ్చే నిధులను దుబారాగా వాడుకుంటూ పట్టణ అభివృద్ధిని శూన్యంగా మార్చుతున్నారని పరకాల బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ విమర్శించారు. బుధవారం పరకాల బీజేపీ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన రోడ్డు క్లీనింగ్ మిషన్ వాహనాన్ని



పక్కకు పెట్టడం విడ్డూరమని, బస్టాండ్ కూడలి ప్రమాదాలకు కేంద్రంగా మారిందని అన్నారు. వంద పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. పరకాల అభివృద్ధి జరగాలని నిజంగా కోరుకునేది బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. పట్టణంలో వ్యాపారాలు కుదేలై వ్యాపారస్తులు పరకాలను వదిలి వెళ్తున్నారని, పరకాల అభివృద్ధి కోసం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలుగా పరకాలలో తట్టెడు మట్టికూడా పోయలేదని, కోట్ల నిధులు వస్తున్నా అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నార్లాపూర్ నూతన పోలీస్ స్టేషన్ను ప్రారంభించిన మంత్రి సీతక్క




**ఏటూర్ నాగారం డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నందు నూతనంగా నిర్మించిన నార్లపూర్ పోలీస్ స్టేషన్ను రాష్ట్ర పంచాయతీ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ములుగు జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపీఎస్

## మేడారం జాతర దృష్ట్యా కీలక ముందడుగు

అధ్యక్షతన జరుగగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, ఓఎస్డీ శ్రీ శివం ఉపాధ్యాయ, ఏఎస్పీ ఏటూరునాగారం మనన్ బట్ పాల్గొన్నారు. ఈ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ అధికారి ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ స్థాయిలలో సుమారుగా 30 మంది పనిచేయనున్నారు. ఈ నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం మేడారం మహాజాతర దృష్ట్యా ఎల్లప్పుడూ ప్రజలకు భక్తులకు గుత్తికొయా గిరిజన ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జాతర సమయంలో లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వేగవంతమైన పోలీస్ సేవల అందించడంలో ఈ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నార్లాపూర్ పోలీస్ స్టేషన్ హౌస్ అధికారిగా ఎస్ ఐ ఏ. కమలాకర్ విధులు నిర్వహించనున్నారు, పస్రా పరిధిలో ఈ స్టేషన్



పనిచేస్తుంది పస్రా సర్కిల్ ఇన్స్పెక్టర్గా దయాకర్ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తారు. జిల్లాలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నూతన స్టేషన్ను ఏర్పాటు చేసినట్లు, ఇది ప్రజలకు మరింత చేరువైన, సమర్థవంతమైన సేవలకు నాంది పలుకుతుందని అన్నారు.



# హోటల్ అశోక గ్రాండ్ నీ ప్రారంభించిన మంత్రి సీతక్క

**ఏటూర్ నాగారం డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిప్ప అశోక్ మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన హోటల్ అశోక గ్రాండ్ నీ రిబ్బన్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు వారు ప్రారంభిస్తున్న వ్యాపారంలో ఉన్నతంగా ఎదగాలని వారికి వారికి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇటీవలే జరిగిన సీఎం కప్ 2025 గేమ్స్ లో జరిగిన పోటీల్లో గెలుపొందిన కరాటే క్రీడాకారులకు మంత్రి సీతక్క చేతుల మీదుగా నగదు బహుమతి అందచేశారు. వారు జాతీయ స్థాయిలో కూడా రాణించి ములుగు జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న నాయకులు గంపల శివ. తదితరులు పాల్గొన్నారు.

# పస్రా నూతన ఎస్సైగా తాజుద్దీన్

- ఆయన ఎక్కడ విధులు నిర్వహించిన ప్రజల హృదయాల్లో నిలిచిన సేవలు
- ఆదర్శంగా నిలిచిన ఎస్ఐ తాజుద్దీన్ విధి నిర్వహణ



**ఏటూర్ నాగారం డిసెంబర్ 31ప్రజా జ్యోతి :** ములుగు జిల్లా పస్రా నూతన ఎస్సైగా ఎస్కే తాజుద్దీన్‌ను నియమిస్తూ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన భూపాల పల్లి జిల్లాలోని సిసిఎస్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో వెంకటాపురం. ఏటూర్ నాగారం. పోలీస్ స్టేషన్లో సామర్థవంతంగా విధులు నిర్వహించిన అనుభవం అందరికీ సుపరిచితుడు. ప్రజా భద్రతే పరమావధిగా, సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ ఎస్ఐ (సబ్ ఇన్స్పెక్టర్) తాజుద్దీన్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. తమ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచి, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని మరింత బలపరిచారు. ప్రాంతంలో చిన్న చిన్న సమస్యల నుంచి కీలకమైన ఘటనల వరకు ప్రతి అంశాన్ని సమర్థవంతంగా పరిష్కరిస్తూ, న్యాయం, నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించడం ద్వారా ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా ప్రజలకు స్నేహపూర్వకంగా అందుబాటులో ఉండటం, సమస్యలను ఓర్పుతో వినడం, తక్షణమే స్పందించడం వంటి లక్షణాలు ఆయనను ఒక మంచి అధికారిగా నిలబెట్టాయి. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటూనే, సామాజిక శాంతి కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, యువతను తప్పుదారుల నుంచి మళ్లించడం వంటి కార్యక్రమాల్లోనూ ఎస్ఐ తాజుద్దీన్ కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో చేసిన అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

ఎస్ఐ తాజుద్దీన్ అంకితభావం, నిజాయితీతో కూడిన విధి నిర్వహణను గుర్తించిన ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. “ఇలాంటి అధికారులు పోలీస్ శాఖకు గర్వకారణం” అంటూ ప్రశంసించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తున్న ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్ విధి నిర్వహణ ప్రతి అధికారికి ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజలకు భద్రత, నమ్మకం, న్యాయం అందించడంలో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలవనున్నాయి. పస్రా ఎస్సైగా విధుల్లో బాధ్యతలు స్వీకరించడంతో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో బారి చేరికలు

- మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రాంనగర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గాదె జయకృష్ణ



**ఏటూర్ నాగారం డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం మండలం రాంనగర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రస్తుత వార్డు సభ్యులు గాదె జయకృష్ణ సుమారు 20 మంది నాయకులు మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంత్రి సీతక్క ములుగు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు చెప్పారు

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యులను చేస్తామని వారందరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,మండల సీనియర్ నాయకులు చిటమట రఘు,జిల్లా వాక్యదర్శి వావిలాల ఎల్లయ్య, గంపల శివ.మాజీ ఎంపీటీసీ కోడి గోపాల్,రామన్నగూడెం సర్పంచ్ గద్దల నవీన్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టూ వీలర్ బైక్ ఢీకొని వృద్ధుడు మృతి



**రాయపర్తి, డిసెంబర్, 31, ప్రజా జ్యోతి :** ద్విచక్ర వాహనం (బైక్) ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మైలారం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు, గ్రామస్తులు,పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లిపెంటయ్య(70) బట్టలను ఇస్త్రీ చేయించుకొని తిరిగి ఇంటికి వెళుండగా వరంగల్ నుండి తొర్రూరు వైపు వెళుతున్న టూ వీలర్ బైక్ అతి వేగంగా వచ్చి డీకొట్టడంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు..కాగా మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం వర్ధన్నపేట హాస్పిటల్ కు తరలించారు.మృతుని కుమారుడు వెంకన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

# గట్టమ్మతల్లి దేవాలయం వద్ద నూతన పార్కింగ్

- భక్తుల సౌకర్యమే మా మొదటి ప్రాముఖ్యత - ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్
- భక్తులకు ఇబ్బంది కలగకుండా దేవాలయానికి అతి సమీపంలో ఏర్పాటు
- నూతన ప్రణాళికలతో నూతన ఉత్సాహంతో పని చేస్తున్న ములుగు పోలీస్




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు సౌకర్యవంతమైన పార్కింగ్ ఏర్పాట్ల కోసం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ జిల్లా ఫారెస్ట్ డిఎఫ్ఓ కిషన్ జాదవ్ తో కలిసి గట్టమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్కు అనువైన ప్రాంతాన్ని ఎంచుకొని చదును చేశారు. కాగా బుధవారం ఉదయం చదును చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ ప్రాంతాన్ని జాతర సమయంలో వేల సంఖ్యలో వచ్చే ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాలపార్కింగ్కు ఉపయోగించేందుకు,సుమారు 10 ఎకరాల మేర ప్రాంతాన్ని అనుకూలంగా తీర్చిదిద్దారు. ఈ సారి ట్రాఫిక్ ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి కూలంగా మారనుంది.కాగా జిల్లా ఎస్పీ ములుగు జిల్లా అటవీశాఖ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పార్కింగ్ ప్రాంతంలో వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్పష్టమైన రేడియం స్టిక్కర్లు,దిశానిర్దేశక సైన్బోర్డులు ఏర్పాటు చేయాలని,రాత్రి సమయంలో సైతం స్పష్టంగా కనిపించేలా సూచికలూ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. జాతరకు వాహనాలు సులభంగా వచ్చేందుకు అవసరమైన ర్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ నుండి ఆలయ మార్గం వరకు ట్రాఫిక్ నియంత్రణ,వాహనాలు సాఫీగా రాకపోకలు జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించారు.మేడారం మహా జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు.



## క్యాలెండర్, ఆవిష్కరించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి

– తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి





**భువనగిరి, రూరల్ డిసెంబర్ 31(ప్రజాజ్యోతి) :** బివన్ తిమ్మాపురం గ్రామ,పెద్దలు భువనగిరి మాజీ,సింగిల్విండో చైర్మన్,ఎడ్ల సత్తిరెడ్డి,మరియు సర్పంచ్,ఎడ్ల వెంకట్ రెడ్డి,ఆధ్వర్యంలో 6వ,వార్డు సభ్యులు మాజీ పాలసంఘం చైర్మన్ జిన్న నర్సింహ గురుస్వామి నూతన సంవత్సర,2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం గ్రామ అయ్యప్ప,స్వాములు అత్యంత భక్తి శ్రద్ధలతో,గత 41రోజులుగా అయ్యప్ప,స్వామి కఠోర దీక్షను చేపట్టి మోహన్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకుని శబరిమలై బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దర్శనార్థం శబరిమల,వెళ్తున్న అయ్యప్ప స్వాములు,మీయొక్క యాత్రను క్షేమంగా పూర్తి చేసుకుని తిరిగి రావాలని కోరారు.

## సమన్వయ పాలనతో ముందుకు

– గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచులు, పాలకవర్గం





**తుంగతుర్తి, డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి) :** గ్రామ అభివృద్ధే అజెండాగా నూతన సంవత్సర శుభాకాంక్షలను గ్రామ ప్రజలకు సర్పంచ్ లతో పాటు పాలకవర్గం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ...నూతన సంవత్సరంలో గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.ఎన్నికల హామీల అమలుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. పాలకవర్గం ఐక్యతే గ్రామ పురోగతికి బలమని పేర్కొంటూ, ప్రజల మద్దతుతో పారదర్శక పాలన కొనసాగిస్తామని రాజకీయంగా స్పష్టమైన సందేశం ఇచ్చారు. గ్రామస్తుల సహకారంతో పారదర్శక పాలన కొనసాగిస్తామని, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన సంవత్సరం గ్రామ ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శుభఫలితాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వార్డు సభ్యుడు సురేష్‌కు సన్మానం



**ఆలేరు డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇటీవల గెలిచిన వార్డు సభ్యులు ధార సురేష్ కు గ్రామ మాల సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాస మల్ల చంద్రయ్య, బొమ్మల శ్రీను, కుదుదుల భాస్కర్, సీత మహేష్, రమేష్, బిక్షపతి, కుమార్,బాబు,మహేందర్, జోగయ్య, యాదగిరి, కర్ణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి) :** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృష్ణవేణి పాఠశాల ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని తెలిపారు.విద్యార్థుల్లో బాధ్యతాభావం, పరిపాలనా అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.ఈ ఒక్కరోజు నిర్వహించిన స్వపరిపాలన కార్యక్రమంలో సీఎంగా ఎల్.సురేష్, డిప్యూటీ సీఎంగా కె.అనిరుద్, విద్యాశాఖ మంత్రిగా ఎం.లోకేష్, ఐఏఎస్ అధికారిగా సాయిబావాని, ఆర్జేడిగా ఉమేష్, డీఈఓగా మోక్షిత, ఎంఈఓగా మరియు ప్రధానోపాధ్యాయురాలిగా గీతిక బాధ్యతలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.కార్యక్రమం ముగింపులో పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు బహుమతులు అందజేసి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభినందించారు.

## మోడీ చిత్రపటానికి పలాభిషేకం

– బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్



**ఆలేరు డిసెంబర్ 31( ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శాయిగూడెం గ్రామం లో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి మహేందర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్ర పటానికి పలభిషేకం చేయడం జరిగింది.ఇందులో బాగంగా ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం అన్నదాతలకు మోడీ న్యూ ఇయర్ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది.కిసాన్ సమ్మాన్ నిధి కింద ఏటాయిస్తున్న మొత్తం పైపు 6వేల నుంచి 10వేలకు పెంచడంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. మోడీ చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ బైరి నర్సయ్య, బీజేపీ గ్రామ ప్రధాన కార్యదర్శి కుండె గణేష్, యువజన నాయకులు బైరి లవన్ కుమార్, గ్రామ రైతులు బీదని లింగయ్య కట్టేగొమ్ముల సిద్ధారెడ్డి, ఊదరి రాములు,గంగాధరి సత్తయ్య, ముద్దెపాక లింగయ్య, కుండె బీరయ్య, గంగదారి చిన్న సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం వంగిన చేయి... పార పట్టి పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన సర్పంచ్

– చేతల్లోనే రాజకీయ సందేశం ఇచ్చిన సర్పంచ్ సాయిబాబా



**తుంగతుర్తి, డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి) :** తుంగతుర్తి మండల కేంద్రంలో సర్పంచ్ గా ఎన్నికైన మల్లెపాక సాయిబాబా తన రాజకీయ శైలితో ముందుకెళుతున్నారు.అధికార కుర్చీలో కూర్చొని ఆదేశాలు ఇవ్వడమే కాదు, స్వయంగా పార చేతబట్టి మురికి కాలువలు శుభ్రం చేస్తూ ప్రజాసేవకు నిర్వచనం చెప్పారు. ఇప్పటి రాజకీయాల్లో మాటలకే పరిమితమైన నాయకత్వా నికి భిన్నంగా, పనితోనే ప్రజల నమ్మకం గెలుచుకోవాలనే సంకల్పాన్ని సాయిబాబా చూపించారు. గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరించడం ద్వారా పాలన ప్రజల మధ్య నుంచే ప్రారంభమవుతుందన్న సందేశాన్ని ఇచ్చారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని మొదటి వార్డులో గ్రామ ఉపసర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి స్వయంగా తానే పారపట్టి పారిశుద్ధ్య కార్మికుడిగా మారారు.సర్పంచ్ చేసిన ఈ చర్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి నాయకత్వమే గ్రామాభివృద్ధికి బాట" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ప్రజా సమస్యలే అజెండా

- వెంపటిలో నూతన పాలకవర్గం మొదటి సమావేశంలో కీలక చర్చ
- గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పాలకవర్గం






**తుంగతుర్తి, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి) :** గ్రామం లోని సమస్యల పరిష్కారానికి మండల పరిధిలోని వెంపటి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం తొలి సమావేశాన్ని బుధవారం సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించింది. ఈ సమావేశంలో గ్రామంలో నెలకొన్న తాగునీటి ఇబ్బందులు, మురుగు కాలువల శుభ్రత, అంతర్గత రహదారుల మరమ్మ తులు, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్యం వంటి పలు కీలక సమస్యలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. గ్రామ ప్రజల అవసరాలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని పాలకవర్గం నిర్ణయించింది. ప్రతి సమస్యకు దశలవారీగా పరిష్కారం చూపిస్తూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేస్తామని సభ్యులు తెలి పారు. ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిది ద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని సమావేశం లో స్పష్టం చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి వీరేందర్, ఉప సర్పంచ్ దాసరి మంజుల,వార్డు సభ్యులు మురగుండ్ల వీరయ్య, గుండ గాని అనిల్,దాసరి మంజుల, పులుగుజ్జ నరేష్, పుల్లూరు సాయమ్మ, గుండ్ల శేఖర్, పొన్నం యశోద, దేశ బోయిన కేతమ్మ, తండు శారద, పుల్లూరు జగదీష్, వేల్పుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి కళాశాలలో హెచ్ఐవి అవగాహనా కార్యక్రమం






**భువనగిరి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** హెచ్ఐవి నియంత్రణలో యువత పాత్ర కీలకం జాతీయ సేవా పథకం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (టీజీఎస్ ఏసిఎస్) సమన్వయంతో భువనగిరిలోని జాగృతి,డిగ్రీ మరియు పీజీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ పీర్ లీడర్స్ కన్వెన్షన్‌ను నిర్వహించించా.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.వెంకట రమణ, రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, మాట్లాడుతూ యువత, ఆరోగ్యక రమైన జీవనశైలి ద్వారా హెచ్ఐవి నివారణ సాధ్యమని వివరించారు. రెడ్ రిబ్బన్,క్లబ్ కార్యక్రమం ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందిస్తూ, స్టిగ్మా రహిత సమాజం కోసం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల గ్రామా లలో పని చేయాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన గందే రమేష్, టీజీ సాక్స్, జాయింట్ డైరెక్టర్ మాట్లా డుతూ 25–30, ఏళ్ల వయస్సు గల వర్గంలో కొత్త హెచ్ఐవీ కేసులు అధికంగా, గుర్తించబ డుతున్నాయని పేర్కొంటూ లక్షిత అవగాహన, నివారణ మరియు తొందరగా పరీక్షలు చేయించుకునే కార్యక్ర మాల అవ సరాన్ని తెలియజేశారు. రిసోర్స్ పర్సన్ డా.ఆకులపెల్లి మధు, జీవన నైపుణ్యాల ద్వారా హెచ్ ఐవీ నివారణపై అవగాహన,కల్పిస్తూ, సరైన నిర్ణయాలు తీసుకోవడం, స్వీయ నియంత్రణ మరియు సానుకూల జీవన శైలిని అవలంబించడం ఎంత ముఖ్యమో వివరించారు. నర సింహ స్వామి మాట్లాడుతూ, హెచ్ ఐవీ మరియు, ఎయిడ్స్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలు, వ్యాప్తి మార్గాలు నివారణ పద్ధతులు, చికిత్స సేవలపై వివరణ ఇచ్చారు. పాజిటివ్ స్పీకర్ భవని తన వ్యక్తిగత అనుభ వాలను, పంచుకుంటూ, స్టిగ్మా, వివక్షపై మాట్లాడి, హెచ్ఐవీతో జీవిస్తున్న వారిపై సానుభూతి, మద్దతు చూపాలని విద్యార్థులను ప్రేరేపించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ ఎస్ మల్లేశం మరియు,వైస్ ప్రిన్సిపాల్ మని పాల్ రెడ్డి అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వెంకటే శం, ఇస్తారి 200, మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ





**గుండాల, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి) :** గుండాల మండలంలోని వెల్మజాల గ్రామపంచాయతీ కార్యాల యం వద్ద సంఘ బంధం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఇందిరా మహిళా శక్తి" పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ బంధం అధ్యక్షురాలు బొడ్డుపల్లి రేణుక అధ్యక్షత వహించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవిత గారు, ఉపసర్పంచ్ కచ్చిగల్ల మహేందర్ గారు మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర మహిళకు చేరేలా కృషి చేస్తున్నా మని తెలిపారు. మహిళలు స్వావలంబన సాధించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతా యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ వార్డు సభ్యులు ఏ.కిషన్, ఏ.బాలరాజు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు చ.వినోద్, గ్రామ యువకులు అశోక్, మధు, నవీన్, మల్లాచారి, సామాజికవేత్త నీరటి పురుషోత్తం పాల్గొన్నారు.అలాగే ఎఫ్ పిఓ మహిళా సంఘం లీడర్లు కొడారి మాధవి, వివోఏ జయమ్మ, పూజ, లక్ష్మి, యాదమ్మ, సత్యలక్ష్మి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమ్మా... ఎందుకిలా చేశావ్..!

– ప్రాణం పోసావ్..ఆడబిడ్డ అని తెలియగానే చంపేశావ్..!!

– షాబూనగర్‌లో చెత్తకుప్పలో గర్భస్థ ఆడ శిశువు మృత దేహం లభ్యం





**మిర్యాలగూడ, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి) :** పదినిమిషాల మీ పడక సుఖం కోసమో..మీ వంశం నిలబడాలనో.. అడగకుండానే నాకు ప్రాణం పోసావు.. నేను నీలాంటి ఆడబిడ్డ అని తెలియగానే నిర్ధాక్షిణ్యంగా గర్భంలోనే నా ప్రాణం తీశావు... నేను ఏమి పాపం చేశాను అమ్మా అంటూ ప్రశ్నిస్తున్నాయి.. గర్భస్థం లోనే మృతి చెందిన ఆడబిడ్డల మృతదేహాలు.. ఇటీవల మిర్యాలగూడలో వరుసగా ఇలాంటి దారుణాలు వెలుగు చూస్తుండగా.. పట్టణవాసులు ఆందోళనకు గురవుతున్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం లోని షాబునగర్‌లో పారిశుద్ధ్య కార్మికులు చెత్తను తొలగిస్తుండగా మురికి కాలువలో ప్లాస్టిక్ కవర్ దర్శనమిచ్చింది. దానిని విప్పి చూడగా మృతి చెందిన ఆడ గర్భస్థ శిశువు మృతదేహం వెలుగు చూసింది. దీంతో వెంటనే అతను పోలీసులకు సమాచారం అందించడంతో మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, వన్ టౌన్ సిఐ ఎం. నాగభూషణరావు, ఎస్ఐ సైదిరెడ్డిలు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. శిశువు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమీపంలోని సీసీ కెమెరాల పుటేజిని పరిశీలించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం బయటకి వెలుగు చూడటంతో కాలనీవాసులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఆడపిల్ల కావడంతోటే గుర్తుతెలియని వ్యక్తులు అబార్షన్ చేయించి మురికి కాలువలో శిశువును పడేసి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మానవత్వం మరిచి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసుల ను కోరారు. రెండు నెలల క్రితమే విద్యానగర్ సబ్ జైల్ రోడ్డు ఏరియాలో కుక్క నోట్లో ఓ ఆడ గర్భస్థ శిశువు మృతదేహం లభ్యం అయింది. తిరిగి బుధవారం మరో శిశువు మృతదేహం లభించడం తో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస సంఘటనలు వెలుగు చూస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారు అని, నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ, అబార్షన్లు చేస్తూ గర్భంలోనే ఆడ శిశు వులను హతమారుస్తున్నారంటూ స్థానికులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఇలాంటి ఆకృత్యాలు వెలుగు చూడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మండల పరిషత్ పాఠశాలలో నూతన సర్పంచ్‌కు ఘన సన్మానం







**గుండాల, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) :** గుండాల మండలంలోని అనంతారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పి.రజినీ కుమారి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ పెండ్యాల వినోద్ కుమార్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సర్పంచ్ పెండ్యాల వినోద్ కుమార్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా తన సహకారం అందిస్తానని, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని పేర్కొంటూ, వారి విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరం 2026కి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచడం విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. సుధాకర్, రమేష్, ప్రమీల, నాంచారమ్మతో పాటు అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచికి ఘన సన్మానం

– కొర్ర శ్రీను నాయక్ పాత్లావత్ తండా, సర్పంచ్

**దేవరకొండ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) :** ఇటీవలే నూతన సర్పంచిగా ఎన్నికైన పాత్లావత్ తండా గ్రామ సర్పంచ్ కొర్ర శ్రీను నాయక్ కి ఎంపీడీవో, పంచాయతీ రాజ్ సిబ్బంది కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతర ఎంపీడీవో పార్వతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందాలని వారు సూచించారు. అనంతరం నూతన సర్పంచ్ కొర్ర శ్రీను నాయక్ మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించి, నమ్మకంతో గెలిపించిన పాత్లావత్ తండా, గ్రామపంచాయతీ ప్రజలందరికీ ఎప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా అన్నారు. గ్రామంలోని ప్రతి సమస్యను తీరుస్తానన్నారు ముఖ్యంగా సంక్షేమ పథకాలు,వృద్ధులు విద్యుత్తు,విద్య,ఆరోగ్యం పారిశుద్ధం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఏ ఈ శంకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్ లతీఫుద్దీన్, పంచాయతి సెక్రటరీ పూర్ణచందర్, ఏపీవో ఇర్మియ తదితరులు పాల్గొన్నారు..



# ప్రజా ప్రతినిధులకు సన్మానం




బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి డిసెంబర్ 31 నిజామాబాద్ జిల్లా భీంగల్మండలంలోని బాబానగర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ లతో పాటు వార్డ్ సభ్యులను సన్మానం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల బృందం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ శ్రీరామ్ సుమలత, అరవింద్ ఉపసర్పంచ్ మంద విమల్ తో పాటు వార్డ్ సభ్యులను పూల మాల, శాలువా తో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుస్మ మేడం అన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవాలందించాలని కోరారు. సర్పంచ్ మాట్లాడుతూ. సర్పంచ్ గా నమ్మకం ఉంచి విజయం అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు తమ వంతు సహకారం అందజేస్తామని తెలిపారు. స్టూడెంట్స్ కు నాణ్యమైన విద్యను అందజేయాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకుని స్టూడెంట్స్ ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలకు ఎంపికైన భీంగల్ విద్యార్థిని యెన్ను శ్రీకరి



బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి డిసెంబర్ 31 నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలంలో శ్రీ సరస్వతీ విద్యా మందిర్ భీంగల్ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న యెన్ను శ్రీకరి D/O శ్రీధర్ R/O భీంగల్ అనే విద్యార్థి నిన్నటి రోజు ఆర్మూర్ లో విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి విద్యార్థిని పాఠశాల ప్రధానాచార్యులు రాస రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. నర్సారెడ్డి, అకడమిక్ ఇంచార్జ్ పి. సాయిచరణ్, వేదిక్ మ్యాథ్స్ బోధించిన ఉపాధ్యాయులు సిహెచ్. కార్తీక్, ఎన్. రాకేష్, ఆర్. రవికుమార్, డి. స్రవంతి తో పాటు మరియు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం కూడా అభినందించినారు.

# గ్రామంలో స్ట్రీట్ లైట్ ఏర్పాటు

ఎన్నికలలో ఇచ్చిన హామీ అమలు.. గ్రామ ప్రజల సంతోషం వ్యక్తం





ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్. 31 ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామంలో స్థానిక సంస్థలలో ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గౌరారం గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఇమ్మడి హేమలత గోపి,ఉప సర్పంచ్ అఖిల సాయి, వార్డు మెంబర్లు, గ్రామంలో సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ ప్రజలు,వడ్డెర కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం సర్పంచ్ ఇమ్మడి హేమలత గోపి మాట్లాడుతూ గ్రామానికి అభివృద్ధితోపాటు గ్రామ ప్రజల సమస్యల పట్ల పరిష్కారం కోసం ఎల్లవేళలా అనునిత్యం అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ధ్యేయమని తెలిపారు.రానున్న భవిష్యత్ కాలంలో గౌరారం గ్రామాన్ని జిల్లా స్థాయిలో మంచి పేరు వచ్చేలా అభివృద్ధి పనులు చేయించడం జరుగుతుందని తెలిపారు,దీనికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి హేమలత గోపి,ఉప సర్పంచ్ అఖిల సాయి, వార్డు సభ్యులు తొగరి సాయిలు,పల్లికొండ లలిత నరేష్, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు సిపి సాయి చైతన్య




నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 31 (ప్రజా జ్యోతి) మన నూతన తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ముందుగా శాంతి భద్రతలు అత్యంత కీలకమైనవి అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి అలజడులు, అశాంతి పరిస్థితులు లేకుండా శాంతియుత వాతావరణం నెలకొన్నప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు, కొత్త పరిశ్రమలుఆకర్షితమవుతాయని ఆయన తెలిపారు. అప్పుడే తెలంగాణ నిజమైన అర్థంలో బంగారు తెలంగాణగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, తద్వారాపోలీసులకు–ప్రజలకు మధ్య మంచి సత్సంబంధాలుఏర్పడతాయని తెలిపారు.చట్టానికి లోబడి వ్యవహరించే వారిపట్ల పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ఫ్రెండ్లీగా ఉంటుందని, అయితే చట్టాన్ని అతిక్రమించే వారిపై మాత్రం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శాంతియుత వాతావరణం కొనసాగితేనే ప్రజలందరూ భద్రతాభావంతో, సుఖశాంతులతో జీవించగలరని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రజలందరూ రాబోయే నూతన సంవత్సరాన్ని ఎలాంటి భయాందోళనలు లేకుండా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య తెలిపారు.

## డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌కు ఘన సన్మానం

- బీర్కూరు మండలంలో కాంగ్రెస్ నేతల ఆత్మీయ ఆహ్వానం



బాన్సువాడ/బీర్కూరు ఆర్‌సి డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి): కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ బుధవారం బీర్కూరు మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం జిల్లా అధ్యక్షులు బసవరాజు పటేల్ ఆయన నివాసంలో డీసీసీ అధ్యక్షుడిని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం మల్లికార్జున్ బీర్కూరు మండల పరిధిలోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో పండితులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా బీర్కూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమైన డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్, ఉపాధ్యక్షుడు గొండ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు బసవరాజు పటేల్, మాజీ ఎంపీపీ రఘు, మియాపురం శశి కాంత్ , మేకల విట్టల్ ,ఇతర నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె గుండెల్లో ఆశల దీపాలు నూతన సంవత్సరానికి స్వాగతం

- పాత సంవత్సరాన్ని సాగనంపుతూ, నేటి కోసం ఎదురుచూస్తున్న గ్రామీణ జీవితం

- ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 31 (ప్రజా జ్యోతి) కాలం మరో అడుగు ముందుకు వేసింది.మట్టివాసన కలిసిన పల్లెలో పాత సంవత్సరం మౌనంగా వెనక్కి నడుస్తుంటే, కొత్త ఆశలతో నూతన సంవత్సరం తలుపు తట్టుతోంది. గ్రామీణ ప్రజల జీవితంలో సంవత్సరం మారడం అంటే కేవలం క్యాలెండర్ మారడమే కాదు... అది జీవన పోరాటానికి మరో కొత్త అధ్యాయం.పల్లెలో ఉదయాలు ఇప్పటికీ అదేలా మొదలవుతాయి.కోడిపుంజు కూసే శబ్దం, ఎద్దుల మెడలో గంటలు, పొలాల వైపు అడుగులు వేస్తున్న రైతు, ఉపాధి కోసం బయలుదేరే కూలీ, బడికి వెళ్తున్న పిల్లల నవ్వులు... ఇవన్నీ కలిసే గ్రామ జీవితం. అయితే ఈ దృశ్యాల వెనక దాగి ఉన్న కష్టాలు, ఆందోళనలు, అనిశ్చితి గత సంవత్సరం మరింత తీవ్రంగా కనిపించాయి.

### గత సంవత్సరం పల్లెకు కష్టాలే ఎక్కువ

వర్షాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి...సాగు ఖర్చులు ఆకాశాన్ని తాకడం...విత్తనాలు, ఎరువులు, మందుల ధరలు పెరగడం...పంట పండినా గిట్టుబాటు ధరలు లేక రైతు నష్టాల్లో మునగడం...రైతు కుటుంబాల ముఖాల్లో చిరునవ్వుల కంటే ఆందోళనే ఎక్కువగా కనిపించింది. అప్పుల భారం, బ్యాంకుల నోటీసులు, వడ్డీ వ్యాపారుల ఒత్తిళ్లు – ఇవన్నీ గ్రామీణ జీవితాన్ని బరువెక్కించాయి.ఉపాధి హామీ పనులు ఎప్పటికప్పుడు లభించకపోవడంతో కూలీల జీవనం కుదేలైంది. గ్రామాల్లో పని లేక పట్టణాల వైపు వలసలు పెరిగాయి. యువత చేతుల్లో డిగ్రీలు ఉన్నా, కడుపు నింపే పని కోసం దూర ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో వృద్ధులు, మహిళలు, పిల్లలు ఒంటరిగా మిగిలిపోతున్నారు.

### అయినా పల్లె ఓడిపోలేదు

ఎన్ని కష్టాలొచ్చినా పల్లె మనసు తట్టుకునే శక్తి కోల్పోలేదు.వర్షం లేకపోయినా ఆశ వదలని రైతు, పని లేకపోయినా రేపు బాగుంటుందన్న నమ్మకంతో జీవించే కూలీ, కష్టాల్లో పక్కింటివారికి అండగా నిలిచే గ్రామీణ ఐక్యత – ఇవే పల్లె బలంగా నిలిచే మూలస్తంభాలు.పండుగల వేళ ఒకరి ఇంట్లో లేని ఆనందం మరో ఇంట్లో పంచుకుంటారు. ఆడ–మగ తేడా లేకుండా కష్టాల్లో కలిసి నిలబడతారు. రాజకీయాలు మారినా, ప్రభుత్వాలు మారినా, పల్లె ప్రజల జీవన పోరాటం మాత్రం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది.

### నూతన సంవత్సరంపై పల్లె ఆశలు

నూతన సంవత్సరం వస్తోందంటే గ్రామీణ ప్రజల గుండెల్లో ఎన్నో ఆశలు చిగురిస్తాయి.– పంటలకు గిట్టుబాటు ధరలు రావాలి– సాగునీరు సమృద్ధిగా లభించాలి– ఉపాధి హామీ పనులు క్రమం తప్పకుండా ఉండాలి– గ్రామాల్లోనే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి– ప్రభుత్వ పాఠశాలలు బలపడాలి– ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం అందుబాటులో ఉండాలి– తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య సమస్యలు తీరాలిఇవన్నీ పెద్ద కోరికలు కావు... ఇవి గ్రామీణ ప్రజల కనీస అవసరాలు.

### మాటలకే పరిమితం కాకూడదు

ప్రతి కొత్త సంవత్సరం వస్తే వాగ్దానాలు చాలానే వినిపిస్తాయి. కానీ గ్రామీణ ప్రజలు ఇప్పుడు మాటల్ని కాదు... పనిని చూడాలనుకుంటున్నారు. ఫైళ్లలో కాకుండా పొలాల్లో అభివృద్ధి కనిపించాలి. కార్యాలయాల్లో కాకుండా పల్లె వీధుల్లో మార్పు అనుభూతి కావాలి.రైతు పొలంలో పంట పండితేనే గ్రామం బతుకుతుంది.గ్రామం బతికితేనే రాష్ట్రం నిలుస్తుంది.రాష్ట్రం నిలిస్తేనే దేశం ముందుకు సాగుతుంది.

### నూతన సంవత్సరం పల్లెకు కొత్త వెలుగు కావాలి

ఈ నూతన సంవత్సరం– రైతుకు భరోసా ఇచ్చే సంవత్సరం కావాలి– కూలీకి పని కల్పించే సంవత్సరం కావాలి– యువతకు ఉపాధి చూపించే సంవత్సరం కావాలి– మహిళలకు భద్రత, గౌరవం ఇచ్చే సంవత్సరం కావాలి– ప్రతి గ్రామ ఇంట్లో చిరునవ్వులు పూయించే సంవత్సరం కావాలిపాత సంవత్సరం చేసిన తప్పుల నుంచి పాలకులు పాఠాలు నేర్చుకుని, గ్రామీణ ప్రజల గుండె చప్పుళ్లను అర్థం చేసుకుంటేనే నూతన సంవత్సరానికి నిజమైన అర్థం ఉంటుంది.పల్లె మట్టిలో పుట్టిన ఆశలు...పల్లె గుండెల్లో నాటుకున్న నమ్మకాలు...ఈ నూతన సంవత్సరంలో పంటలాగా పండాలని గ్రామీణ ప్రజలు కోరుకుంటున్నారు.పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ...నూతన సంవత్సరానికి పల్లె ప్రజలు ఆశలతో, ఆత్మవిశ్వాసంతో, జీవన పోరాటంతో స్వాగతం పలుకుతున్నారు.

# రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది

- జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శైలజ





ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) డిసెంబర్. 31ఇందల్వాయి,తిర్మాన్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో యూరియా అమ్మకాలు వాటి నిలువల పైన ప్రత్యేకంగా రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శైలజ తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా ఎరువులకు సంబంధించిన రికార్డులు,స్టాక్ బోర్డ్స్,ఎరువుల విక్రయాలు,ఈపాస్ మిషన్ ద్వారానే జరపాలని సూచించారు.అనంతరం కొత్తగా తీసుకొచ్చిన యూరియా యాప్ పైన రైతులకు అవగాహన కల్పించారు. యూరియా బుకింగ్ యాప్ కొరకు తెలంగాణ రాష్ట్రంలో మొదటగా ఆదిలాబాద్,నల్గొండ,జనగామ, పె ద్దపల్లి,మహబూబాబాద్ ఐదు జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని యూరియా బుకింగ్ యాప్ ను విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. బుకింగ్ యాప్ రైతులకు సులువు కావడంతో రైతులు బుకింగ్ యాప్ పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ పంట పొలాలలో యూరియాను మోతాదుకు మించి వాడడం ద్వారా భూసారం దెబ్బ తినడం వల్ల పంట నష్టాలు సంభవించే అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలిపారు.వేసిన రకరకాల పంటల కు సరిపడినంత మాత్రమే యూరియాను వాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి సర్పంచ్ లోకాని గంగమని గంగారం,ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్,సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్,వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రకాష్ గౌడ్,సొసైటీ కార్యదర్శులు దేవరి శ్రీకాంత్,నాగరాజు సిబ్బంది మెండే రవి,వీర ప్రభు ఉన్నారు.

# పదవి విరమణ చేసిన పోలీస్ సిబ్బందికి ఘన వీడ్కోలు




నిజామాబాద్ రూరల్ :డిసెంబర్, 31 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ పోలీస్ శాఖలో డిసెంబర్ నెలలో పదవి విరమణ మరియు స్వచ్ఛంద పదవి విరమణ చేసిన పోలీస్ సిబ్బందికి బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోకె. చందర్ రాథోడ్, సీఐ (స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్–3) – 43 సంవత్సరాల సేవల అనంతరం,సి.హెచ్. ముక్తేశ్వరరావు, ఏఆర్ ఎస్ఐ (ఏఆర్ హెడ్ క్వార్టర్స్) – 35 సంవత్సరాల సేవల అనంతరం,పి. సంజీవ్, హెడ్ కానిస్టేబుల్–1941 (ధర్పల్లి పీఎస్) – 36 సంవత్సరాల సేవల అనంతరం పదవి విరమణ పొందగా,ఆర్. శివకుమార్, హెడ్ కానిస్టేబుల్–1492 (టౌన్–3 పీఎస్) స్వచ్ఛంద పదవి విరమణ పొందారు.పదవి విరమణ చేసిన సిబ్బందిని శాలువలతో సత్కరించి, పదవి విరమణ శుభాకాంక్షల సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య మాట్లాడుతూ, పోలీస్ శాఖలో అత్యంత పనివత్తిడితో కూడిన విధుల్లో బాధ్యతాయుతంగా, ఎలాంటి రిమార్కులు లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయమని అన్నారు. శాఖకు వారు అందించిన సేవలు ప్రశంసనీయం అని, పదవి విరమణ అనంతరం కూడా అవసరమైతే శాఖ తరపున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పదవి విరమణ చేసిన సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, వారి పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ బస్వారెడ్డి, అదనపు డీసీపీ (ఏఆర్) శ్రీ కె. రామచంద్రరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీనివాస్, శ్రీ తిరుపతి, పదవి విరమణ చేసిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్కు ఘనంగా సన్మానం



సదాశివనగర్ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం యాచారం గ్రామానికి చెందిన కాట్రోత్ నితిన్ అగ్నిపథ్ లో ఆర్మీ జవాన్ గా పంజాబ్ లో విధులు నిర్వహిస్తున్నారు. అయన కు యాచారం గ్రామపంచాయతీలో పీర్సింగ్, గ్రామస్తుల సమక్షంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాచారం సర్పంచ్ బానోత్ గణేష్ నాయక్, సజ్జనాయక్ సర్పంచ్ ప్రకాశ్ నాయక్, ఉప సర్పంచ్ మాలోత్ పరశురాం, మాజీ సర్పంచ్ మాలోత్ రమేష్, సెక్రటరీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ఆనందం కోసం మీ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు




కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31. (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31 సందర్భంగా కామారెడ్డి పట్టణ పరిధిలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడతాయి. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు.నూతన సంవత్సర వేడుకల పేరిట డీజేలు, అధిక శబ్దం వచ్చే సౌండ్ బాక్సులు వినియోగించినా ఉపేక్షించేది లేదు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.అలాగే మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే,వాహనం నడిపిన మైనర్‌తో పాటు వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తాం.ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలగకుండా, సురక్షితంగా నూతన సంవత్సరాన్ని స్వాగతించాలి.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం



భిక్కనూరు,డిసెంబర్ 31( ప్రజా జ్యోతి) భిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో ప్రతినెలా ఏర్పాటు చేసే నెలవారి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## నూతన జూనియర్ కళాశాల మంజూరు చేయాలి: సర్పంచ్



రాజంపేట డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో నూతన జూనియర్ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం గారికి వినతి పత్రం సమర్పించారు. రాజంపేట గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ యువతతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో ఈ వినతి పత్రాన్ని మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ మాట్లాడుతూ, రాజంపేట మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ విద్యకు ప్రభుత్వ స్థాయి విద్యాసంస్థ లేకపోవడంతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక భారంతో చదువును మధ్యలోనే వదిలే పరిస్థితి నెలకొంటోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజంపేట మండల కేంద్రంలో నూతన జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం అత్యవసరమని తెలిపారు. నూతన విద్యాసంస్థ మంజూరైతే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి, వారి ఉన్నత విద్యకు బలమైన పునాది పడుతుందని పేర్కొన్నారు. ఈ వినతి పత్రానికి అధికారుల నుంచి సానుకూల స్పందన లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రయత్నం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత పాల్గొని తమ మద్దతు ప్రకటించారు.

## మురుగు కాలువల శుభ్రం

- రోగాలు పరార్ - వ్యాధులను తరిమి కొట్టాలంటే మురికి కాలువల శుభ్రం ముఖ్యం- ప్రతినెలా శానిటైజర్ తప్పనిసరి





భిక్కనూరు, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామంలో మురికి కాలువలు శుభ్రం చేయడం జరిగింది. సర్పంచి అరుణ స్వామి యాదవ్, ఉపసర్పంచ్ ఆస రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని చెత్తాచెదారంతో పేరుకుపోయిన మురికి కాలువలను శుభ్రం చేయడం జరిగింది. గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఉప సర్పంచ్ ఆశ రమేష్ ను, ఐదవ వార్డ్ మెంబర్ నరేందర్ ను శాలువాతో సత్కరించడం జరిగింది.

# తపాలా కార్యాలయాన్ని తొలగించొద్దు





సిద్దిపేట,డిసెంబర్ 31(ప్రజాజ్యోతి)::-కోర్ట్ అవరణలో ఉన్నటువంటి తపాలా కార్యాలయాన్ని తరలించవద్దని సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, తాటికొండ రమేష్ లు పేరొన్నారు. తపాలా కార్యాలయం తరిలిస్తే ఎంతటి వరకు అయినా పోరాటం చేస్తామంటూ కోర్టు ప్రాంగణంలో ఉన్నటువంటి పోస్ట్ మాస్టర్ న్యాయవాదులుతో కలిసి వెళ్లి ఉన్నతాధికారులతో బుధవారం నాడు మాట్లాడారు. జిల్లా న్యాయస్థాన ఆవరణలో గతంలో ఏర్పాటుచేసిన తపాలా కార్యాలయాన్ని తరలించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని బార్ అసోసియేషన్ సిద్దిపేట తరపున సంబంధిత ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కోర్టుగా ఆవిర్భవించిన తర్వాత కక్షిదారుల సంఖ్య అధికంగా పెరిగిపోవడం దీని కొరకు దావా నోటీసులు సంబంధిత తపాల సంబంధిత టికెట్స్ విరివిగా పెరిగిపోవడం కోర్టు ఆవరణలో తపాలా ఉండటం వలన కక్షిదారులకు న్యాయవాదులకు అందరికీ సౌలభ్యంగా ఉండడం జరిగిందని, సౌలభ్యంగా సౌకర్యంగా ఉన్న దానిని కేంద్ర ప్రభుత్వము, తపాల శాఖ వారు నిన్నటి రోజున ఇచ్చిన సర్కులర్ పేరుతో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉన్న తపాల కార్యాలయాన్ని తరలించాలని చూడటం సమంజసం కాదన్నారు. భవిష్యత్తు కోర్టు అవసరాల నిమిత్తం తప్పకుండా తపాల కార్యాలయాన్ని ఎట్టి పరిస్థితుల్లో తరలించకూడదని, తపాల శాఖ ఉమ్మడి జిల్లా పర్యవేక్షణ అధికారి దృష్టికి, జిల్లాస్థాయి అధికారులకు తపాల సంబంధిత పై అధికారులకు బార్ అసోసియేషన్ ప్రతినిదులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాయి బాబా, లక్ష్మీనారాయణ, తుంగ కనకయ్య, తుమ్మనపల్లి శ్రీనివాసు, గోవర్ధన్ రెడ్డి, మల్లికార్జున్, రాజు ,పూర్ణచందర్ రెడ్డి, కర్రోళ్ల రవిబాబు, నర్సింహా రెడ్డి, నరోజు సత్యనారాయణ, జ్ఞానదీప్, తత్తరి స్వామి తదితరులు పాల్గొన్నారు

# పీఆర్టీయూతోనే సమస్యల పరిష్కారం




నంగునూరు,డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):-పీఆర్టీయూ తోనే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సంస్థ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఒగులం రాజిరెడ్డి అన్నారు. పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పార్థసారథి తో కలిసి బుధవారం నంగునూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో పర్యటించి నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు నంగునూరు మండలం నర్మెటలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి తో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒగులం రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలన్నీ పి ఆర్ టి యు వల్లనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఏ సంఘానికి అయినా కార్యకర్తలే పట్టుగొమ్మలని చెప్పారు. పీఆర్టీయూ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ముఖ్యంగా వేతన సవరణ, ఆరోగ్య కార్డులు, డీ ఏ బకాయిలు పేరుకు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు ఎస్. బొందయ్య, అనుమాండ్ల జనార్ధన రెడ్డి, భైరు సత్తయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, ధీకొండ గోవర్ధన్, ముస్కీర్ రాజయ్య, తడకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలతో క్రమశిక్షణ అలవడుతుంది



భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా మంచి నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమకు కేటాయించిన





నంగునూరు, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):-విద్యార్థులు స్వయంగా బాధ్యతలు నిర్వహించడం ద్వారా క్రమశిక్షణ, సహకారం, సేవా భావం, వంటి విలువలను అలవర్చుకుంటారని అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రధానాచార్యుడు మంద జానయ్య అన్నారు. నంగునూరు మండలం అక్కెనపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్లో స్థానిక స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే విద్యాశాఖ మంత్రి మొదలు అటెండర్ వరకు వారి వారి పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంద జానయ్య వహించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని తెలిపారు. సమిష్టి బాధ్యతను, ప్రజాస్వామిక విలువలను పెంపొందించుటకు స్థానిక స్వపరిపాలన దినోత్సవం ఉపయోగపడుతుందని చెప్పారు, విద్యార్థులు బాధ్యతలను అత్యంత శ్రద్ధాశక్తులతో నిర్వహించి అద్భుతమైన నాయకత్వ లక్షణాలు కనబరిచారని తెలిపారు. విద్యార్థులు మంచి నాయకులుగా ఎదగడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. స్వపరిపాలన దినోత్సవంలో ప్రిన్సిపల్ గా ఎం.రక్షిత, విద్యాశాఖ మంత్రిగా బి.వర్షిని, కలెక్టర్ గా ఎ.నిక్షిత, అడిషనల్ కలెక్టర్ గా రాహిత్య, డీఈవోగా శ్రీకృష్ణ, డీ ఐ ఈ వో గా వరుణ్, ఎమ్మెల్యేగా వెన్నెల, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గా రేవంత్ రెడ్డి, ఎం ఈ వో గా ప్రణవి, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మోడల్ స్కూల్ గా వెన్నెల, తమ తమ పాత్రల్లో ఒదిగిపోయారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.శ్రీనివాస్, సి.హెచ్. రజని, బి.ప్రభాకర్, నర్సయ్య, సుధాకర్, ఎం.పరశురాములు, స్వాతి, భానురేఖ తదితర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు హక్కులు సాధ్యం

- అడెక్వషీ విధానాన్ని రద్దు చెయ్యాలి: రాష్ట్ర కార్యదర్శి సంతోష్



నారాయణఖేడ్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) పోరాటాలతోనే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు హక్కుల సాధ్యం అని అడెక్వషీ విధానాన్ని రద్దు చేసే వరకు పోరాడుతామని ఎస్ స్సి ఎస్ టి రాష్ట్ర కార్యదర్శి ఎస్ సంతోష్ బుధువారం తెలిపారు. నియమాకాలు ప్రమోషన్ ల లోశాపంగా మారిన అడెక్వషీ విధానాన్ని రద్దు చెయ్యాలన్నరు. వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి ఎస్సీ, ఎస్ టి కోటా లోని అన్ని శాఖలో వందశాతం పూర్తి అయిందని అడెక్వషీ విధానం ప్రభుత్వం తీసుకొని రావడం వల్ల ఓపెన్ కేటగిరి లో జాబ్ వచ్చిన రిజర్వేషన్ కోటాలో ఇవ్వడం వల్ల చాలా మందికి ఉద్యోగాలు రాకుండా జీవితం నష్టం అవుతుందన్నారు. ప్రమోషన్ లో కూడా ఫస్ట్ ఉన్నత వర్గాల వారికి ఇచ్చి, తరువాత ఎస్సీ, ఎస్టి లకు ఇవ్వడం వల్ల చాలా మంది ఉద్యోగులు ఏ కేటగిరి లో అపాయింట్మెంట్ అయ్యారో అదే కేటగిరి లో పదవి విరమణ చెందుతున్నారన్నారు. అసలు వందశాతం కోటా ఎక్కడ పూర్తయిందో మాకు బహిరంగాను అసెంబ్లీలో ప్రవేశం పెట్టాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్. సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటి కే రాష్ట్ర కమిటీ తరపున ఇందిరా పార్క్ వద్ద ధర్నా కూడా చేశామని గుర్తు చేశారు. ఇప్పటి కైన ప్రభుత్వం చట్ట విరుద్ధ మైన అడెక్వషీ విధానాన్ని రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ లకు న్యాయం చేయాలని, లేకుంటే ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ స్సి, ఎస్టీ సంఘం సీనియర్ నాయకులు జీవన్ రాథోడ్, కాశిరాం జాదవ్, టి. రాజ్ కుమార్, రాములు, ఎం. రాజ్ కుమార్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల బాగా పని చేయాలి

- కాలమానిని ఆవిష్కరణలో రాజ్ కుమార్



సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులు అందరూ చాలా బాగా పని చేసి సిద్దిపేట జిల్లాను అన్ని రంగాల్లో ముందువరుసలో ఉంచుతున్నారని భవిష్యత్తులో కూడా ఇంకా బాగా పనిచేసి జిల్లాకు రాష్ట్రంలో మంచి పేరు తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజ్ కుమార్ సూచించారు.తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా 2026 సంవత్సర క్యాలెండర్ ను చేతుల మీదుగా కలెక్టరేట్ లో బుధవారం నాడు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ కూడా చాలా చక్కగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చినా కూడా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ముందువరుసలో ఉండి, ఉద్యోగస్తులు కష్టనష్టాలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కార దిశగా చేస్తున్నటువంటి సంఘం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం అని కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా మంచి కార్యక్రమాలు చేసి ఉద్యోగులకు ఏ సమస్య ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకురావాలని దాని పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ కార్యదర్శి విక్రమ్ రెడ్డి గారు మాట్లాడుతూ సిద్దిపేటలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అధికారులకు అనధికారులకు రాజకీయ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు ఏ సమస్య ఉన్నా కూడా సంఘం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడంలో ముందు వరుసలో ఉంటామన్నారు. ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా గత 80 సంవత్సరాల నుంచి టీఎన్జీవో సంఘం ఎన్నో పోరాటాలు చేసి ఉద్యోగులకు సంబంధించిన అన్ని డిమాండ్లను సాధించుకోవడంలో సఫలీకృతం అయిందని ఇప్పుడు కూడా ఉద్యోగులకు చాలా సమస్యలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఇవన్నీ కూడా టీఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ లకు సమస్యలను ఎప్పటికప్పుడు సిద్దిపేట టీఎన్జీవో సంఘం తెలియజేస్తుందని సమస్యలు ఏదైనా పరిష్కరించే ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ యూనిట్ కార్యదర్శి సుమన్, సిద్దిపేట అధ్యక్షులు శశిధర్ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ నే కొట్టినం..హరీష్ లెక్కనా

- అబ్బా...సిద్దిపేటనా అనే ముద్ర పోవాలి
- పార్టీ బలోపేతమే ప్రధాన ఏజండా
- నామినేటెడ్ పోస్టులు సీనియర్లకే
- డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి







సిద్దిపేట, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):- ఇక లెక్కలన్నీ మారాలి..నిన్నటి వరకు ఎలా ఉందో తెలియదు ఇక మాత్రం సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా ప్రతి కార్యక్రమం ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి అన్నారు. గజ్వేల్ లో నియోజకవర్గంలోని 94 గ్రామాల్లో పంచాయితిలను గెలిచి కేసీఆర్ ను కొట్టినోళ్లం..సిద్దిపేటలో హరీష్ రావు కొట్టడం లెక్క కానేకాదన్నారు. జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు, ఆర్.టి ఏ సభ్యులు డా.లక్కరసు సూర్యవర్మ ఆధ్వర్యంలో నూతనంగా జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన ఆంక్షరెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ మీ మద్దతు ఉంటే ఎంత స్పీడ్ గా అయినా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కుటుంబాన్ని పక్కన పెట్టి పార్టీ మీద ప్రేమతో పనిచేస్తే గజ్వేల్ లో 94 సర్పంచ్ లను గెలిపించి జిల్లా పరువు కాపాడామని, ఇక ఏ ఎన్నికలు వచ్చినా గజ్వేల్ లో ఎగిరెది కాంగ్రెస్ జెండా మాత్రమే అన్నారు. ఇక తొవ్వల పడాల్సింది సిద్దిపేట మాత్రమేనని, దృష్టి అంతా సిద్దిపేటనే ఉందన్నారు. కేసీఆర్ ను కొట్టినోల్లం మనకు హరీష్ లెక్క కానేకాదన్నారు.కాంగ్రెస్ బలోపేతమే ఏకైక ఏజండాగా ముందుకు సాగనున్నామని, జెండా పై ప్రేమతో కొన్ని సందర్భాల్లో కాసింత కఠినంగా ఉండాల్సి వస్తుంది అర్థం చేసుకుని అండగా ఉండాలన్నారు. సిద్దిపేట అంటే ఇప్పటి వరకు గాంధీభవన్ లో ఉన్న పేరు తుడిచేద్దామని, ఎవ్వరు అయినా జెండా కిందనే పని చేయాలని,. వ్యక్తి గత ఏజండాలు పని చేయవన్నారు.జిల్లాలోని నామినేటెడ్ పోస్టులు భర్తీ అయ్యాయని, సిద్దిపేట లో భర్తీ కానీ పోస్టులను జనవరిలో భర్తీ చేసి గిఫ్ట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పార్టీ కోసం పని చేసేవాళ్ళు ఎంతో మంది ఉన్నారని, అయితే వారికి కష్టం వస్తే ఎక్కడకు వెళ్లాలో తెలియటం లేదని, ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి కార్యకర్తవారంలో రెండు రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం సమయాన్ని కేటాయించాలని,రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో ఖచ్చితంగా సత్తా చాటాలని,. పని తీరు ఆధారంగా అవకాశాలు ఉంటాయన్నారు.ఇక ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, వారంలో మూడు రోజులు సిద్దిపేటలోనే ఉంటానని,కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటా నన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీలో గ్రూపులను ప్రోత్సాహిస్తున్న వారి సంగతి చూస్తామని, అందరితో కలుపుకుపోయెందుకు ఒక్కటికి రెండు సార్లు కలిసి వచ్చేందుకు అవకాశం కల్పిస్తామని, కొందరు చెబితే వింటారని, మరికొందరిని దారిలో పెట్టేందుకు టైం పడుతుంది కావచ్చు కానీ ముమ్మాటికి కలిసే పని చేస్తామన్నారు.కలిసి రాని వారి కారణాలు కనుక్కుంటాం...మర్యాద ఇస్తాం..పిలుస్తాం. ఒక్కటికి రెండుసార్లు సమాచారం ఇస్తాం.. ముమ్మాటికి కలిసే ఉంటామన్నారు. సిద్దిపేటతో తనది కుటుంబ బంధమని,నామినేటెడ్ పోస్టులన్ని సీనియర్లకే ఇస్తామన్నారు.జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు,ఆర్.టి.ఏ సభ్యులు డా.సూర్యవర్మ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ లో క్రియాశీల పాత్ర పోషించిన ఆంక్షరెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా భాద్యతలు నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఫలితాలు ఒకలా ఉంటే సిద్దిపేట ఫలితాలు ఆశాజనకంగా ఇప్పటివరకు రాలేదని, ఇప్పటి నుండి ఆంక్ష రెడ్డి నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం కాబోతుందన్న ధీమా ఉందన్నారు. రాబోయే మునిసిపల్, ఎంపిటిసి, జడ్.పిటిసి ఎన్నికల్లో గెలుపు గుర్రాలను వెతకాలని, వారికే అవకాశాలు ఇవ్వాలన్నారు. సీనియర్ల సలహాలు, సూచనల మేరకు ముందుకు సాగితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నర్సారెడ్డి, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు చొప్పదండి చంద్ర శేఖర్, జి.శ్రీను, లక్కరసు ప్రభాకర్ వర్మ, నాయకులు గుడికందుల కిష్టారెడ్డి, మార్క సతీష్ కుమార్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఘన స్వాగతం..**

.జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన ఆంక్షరెడ్డిని జిల్లా ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం నాడు సన్మానించారు. అంతకు ముందు ముస్తాబాద్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డా.లక్కరసు సూర్య వర్మ ఇంటివరకు ర్యాలీ నిర్వహించారు.పలు పార్టీల నుండి కాంగ్రెస్ లోకి...పలు పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరిన యువకులకు పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతం కోసం పని చేయాలని,పని చేసే వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు.

# ఉపాధ్యాయ ఐక్యతకు ప్రతీకగా పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ


- మండల విద్యాధికారి ఎన్ సీతారాం





వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 31 వెల్దుర్తి మండల విద్యాధికారి ఎన్ సీతారాం ఆధ్వర్యంలో పీఆర్టీయ ూటీఎస్ (PRTUTS) యూనియన్ క్యాలెండర్‌ను బుధవారం వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అభివృద్ధి, ఉపాధ్యాయుల హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు కోసం యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన ప్రశంసలు తెలిపారు. ఉపాధ్యాయుల ఐక్యతతో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పటిష్టతకు కృషి చేయాలి
- నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి





పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని . గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పరిస్థితి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆరేపల్లి గ్రామం మాజీ సర్పంచ్ శంకర్రావు తో పాటు దాదాపు 50 మందికి పైగా మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు బిజెపి నాయకులు కార్యకర్తలు వివరించాలన్నారు. బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు విజయం వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డ్ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి కృష్ణ. బీజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ. నాయకులు సుధాకర్ అనిల్. అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# సిద్దిపేట పై దృష్టి సారించండి

- ప్రభుత్వ సలహాదారును కోరిన దరిపల్లి



సిద్దిపేట,డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):- సిద్దిపేట నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించాలని పీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కోరారు.బుధవారం నాడు మర్యాదపూర్వకంగా ప్రభుత్వ సలహాదారుడు నరేందర్ రెడ్డిని కలిసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏ విదంగా వ్యవహరించాలో మాట్లాడడం జరిగిందని చంద్రం తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ, రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్ట పడిన వారికి అవకాశాలు ఇవ్వాలని కోరారు. పార్టీ కోసం పని చేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు చంద్రం పేర్కొన్నారు.

# మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



నంగునూరు,డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):- నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే 2026 ఆకారంలో సమావేశ పరిచి వ్యాయామం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ గత సంవత్సరపు వైఫల్యాలను బేరీజు వేసుకుని భవిష్యత్తులో పొరపాట్లు జరగకుండా ప్రణాళికలు ఏర్పరచుకుని నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, భైరు సత్తయ్య, ధీకొండ గోవర్ధన్, ముస్కీర్ రాజయ్య, తడకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తీసుకుందాం టీబీ వ్యాధిని పారాదోలుదాం






- ఆదాని ఫౌండేషన్ సహకారంతో న్యూట్రీషన్ కిట్ల పంపిణీ
- వ్యాధి బారిన పడిన రోగులపట్ల అప్రమత్తత అవసరం
- తాండూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్

**తాండూరు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** పౌష్టికాహారం తీసుకుని రోగాలను దూరం చేద్దామని తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రవీంద్ర యాదవ్ రోగులకు సూచించారు. తాండూరు మండల పరిధిలో కొనసాగుతున్న ఆదాని సిమెంట్ కంపెనీ నిర్వాహకులు కొనసాగిస్తున్న ఆదాని ఫౌండేషన్ సహకారంతో తాండూరు డివిజన్ పరిధిలో నమోదైన టీబి వ్యాధి బాధితులకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజు తీసుకునే ఆహారంలో పోషకాలు ఉండే(పౌష్టికాహారం) కల్గిన ఆహారం తీసుకోవడం పట్ల టీబీ వ్యాధి భారీన పడిన రోగులు త్వరగా కోలుకోవడంతోపాటు ఆ వ్యాధిని సంపూర్ణంగా నియంత్రించడం సాధ్యమ వుతుందని సూచించారు. అలాగే టీబీ, వ్యాధి భారీనా పడిన బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సరైన సమయంలో చికిత్సలు తీసుకుంటే వ్యాధులు త్వరగానే నయం అవుతాయాని చెప్పారు. అదేవిధంగా బాధితులు పోషక విలువలు కల్గిన పౌష్ఠికాహారం తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా వ్యాధులను కూడ నియంత్రించడం సాధ్యమ వుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆదాని కంపెనీ హెచ్ ఓ డి, ఆదాని ఫౌండేషన్ ఇన్చార్జి నాగార్జున, బృందం సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొనె సాల్మన్ రాజుకు నామినేటేడ్ పదవిఇవ్వాలి

- అన్ని క్రైస్తవుల సంఘాలు డిమాండ్
- క్రైస్తవ సమాజానికి సాల్మాన్ రాజ్ సేవలు మరువలేనివి
- క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ డిమాండ్



**యాచారం, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో క్రిస్టియన్ సమాజం గోనే సాల్మన్ రాజుకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని ఏకగ్రీవంగా బుధవారం తీర్మానం చేశారు. రాష్ట్రంలో క్రైస్తవుల కోసం ఆయన జీవితం అంకితం చేసిన వ్యక్తిఅని, గత 30 ఏళ్లుగా క్రైస్తవం సమాజం చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులలో మొదటి వ్యక్తి గొనె అని నియోజకవర్గ క్రైస్తవసోదరులు గుర్తు చేశారు. ఇప్పటికే ఆయన ఎన్నో పదవులు చేపట్టాల్సిన వ్యక్తి కానీ ఆయన పదవుల కోసం కాక ప్రజల కోసం పనిచేశారన్నారు. కావున ఆయన సేవలను క్రైస్తవ సమాజం మర్చిపోలేదని, క్రైస్తవ సమాజం కోటి జనాభా ఉన్న తమకు నాయకత్వ నాయకుడు లేడనీ కావున మా తరపున మా సమస్యల తరపున పోరాటం చేయడానికి సమస్యలు పరిష్కారం చేయడానికి తమ నాయకుడు సాల్మన్ రాజుకు వెంటనే చైర్మన్ పదవి ఇవ్వాలని నియోజకవర్గ క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడానికి రాష్టం మొత్తం తిరిగి నియోజకవర్గాల వారిగా మీటింగ్ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడానికి కీలక పాత్ర పోషించిన సాల్మన్ రాజుకు చైర్మన్ పదవి వెంటనే ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గం తరుపున డిమాండ్ చేసారు. కార్యక్రమంలో క్రిస్టియన్ కోఆర్డినేటర్స్ చెరుకూరు రాజు విక్టర్ సన్నుత్, పాస్టర్స్ సత్యం, రవి జాషువా, మనీల్, రాజు, యాదగిరి తదితరులు పెద్దలు, పాల్గొన్నారు.

## నియోజకవర్గ పునర్విభజనలో అవకాశం వస్తే

# ముద్దం నరసింహ యాదవ్కు టికెట్ ఇప్పిస్తా

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కార్పొరేటర్ ముద్దం జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం







**బోయిన్ పల్లి, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) :** 2026లో తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా అసెంబ్లీ సెగ్మెంట్ల సంఖ్య పెరిగితే బీఆర్ఎస్ పార్టీ తరపున ఓల్డ్ బోయిన పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కు టికెట్ ఇప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు మల్లికార్జున కాలనీ ఆయన నివాసంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హ్యాట్రిక్ కార్పొరేటర్గా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తున్న ముద్దం నరసింహ యాదవ్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజాసేవ చేస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని అన్నారు. నూతనంగా బోయిన్ పల్లి సర్కిల్ కార్యాలయం ఏర్పడడం, డివిజన్ల సంఖ్య పెరగడం వంటి పరిణామాలతో ప్రతి ఒక్కరికీ రాజకీయంగా అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జన్మదినాన్ని పురస్కరించుకుని మహిళలు, యువతతో పాటు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సేవా కార్యక్రమాల భాగంగా 500 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా, మరో 150 మందికి కంటి ఆపరేషన్లు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పందాల సతీష్, శిరీష పగడాల బాబు రావుతో పాటు వివిధ కాలనీల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కుల సంఘాల సభ్యులు, కార్మిక సంఘాల నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని నరసింహ యాదవ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హాజరైన వారందరికీ మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు.

# లాలాగూడాలో జీఆర్పీ వార్షిక సమావేశం

- రైల్వే ప్రయాణికుల భద్రతకు పగడ్బందీ చర్యలు: ఎస్పీ చందన దీప్తి



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి) :** రైల్వే ప్రయాణికుల రక్షణతో పాటు నేరాల నియంత్రణకు జీఆర్పీ పోలీసులు పగడ్బందీ చర్యలు చేపడుతున్నారని చందన దీప్తి తెలిపారు. బుధవారం లాలాగూడలోని జీఆర్పీ కార్యాలయంలో జీఆర్పీ వార్షిక (ఆన్యుయల్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025 సంవత్సరంలో జీఆర్పీ పరిధిలో నమోదైన వివిధ నేరాలు, రికవరీలు, నేరస్థుల అరెస్టులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేరాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు జీఆర్పీ పోలీసులు ఆర్పీఎఫ్ పోలీసుల సహకారంతో సమన్వయంగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రాపర్టీ నేరాలు, ఎన్డీపీఎస్ యాక్ట్ కేసులు, మొబైల్ ఫోన్ల చోరీలు, కిడ్నాప్ల వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షణ ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్లు, రైళ్లలో ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా జీఆర్పీ పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రైల్వే ప్రయాణికులు ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు.

# సుచిత్ర ఎంఎంటి ఎస్ రైల్వే స్టేషన్ను తనిఖీ చేసిన ఎంపీ ఈటల రాజేందర్

- స్టేషన్ మౌలిక వసతులపై అధికారులతో చర్చిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్






**బోయిన్ పల్లి, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సుచిత్ర సెంటర్లోని సుచిత్ర ఎం ఎం టి ఎస్ రైల్వే స్టేషన్ ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించినప్పటికీ స్టేషన్ను ప్రారంభించిన తరువాత పూర్తిస్థాయిలో ప్రజల వినియోగంలోకి రాకుండా నిరుపయోగంగా మారడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, స్టేషన్ను పూర్తిగా ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగంలోకి తీసుకురావడానికి ఏం చేయాలో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మౌలిక వసతులు, రవాణా అనుసంధానం, భద్రత, ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలపై స్పష్టమైన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అలాగే సుచిత్ర ప్రాంతంలో ఎం ఎం టి ఎస్ స్టేషన్ ఉన్న విషయం చాలా మంది ప్రజలకు ఇప్పటికీ తెలియడం లేదని పేర్కొంటూ, స్టేషన్పై అవగాహన పెంచేలా ప్రచారం చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ స్టేషన్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే స్థానికులకు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్లారెడి, రైల్వే అధికారి లలిత, చింతల మాణిక్యారెడ్డి, శ్రీనివాస్ వర్మ, సదా కేశవరెడ్డి ,భారత్ సింహ రెడ్డి, సుబ్బారావు, రాజిరెడ్డి ,మల్లికార్జున్, మురళీకృష్ణ, శ్రీధర్ రెడ్డి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి
- కొత్త ఏడాదిలో ప్రజలందరికీ మంచి జరగాలి



**యాచారం, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** నియోజకవర్గ ప్రజలకు పెద్ద అంబర్పేట్ తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి 2026 కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది ప్రజల జీవితాల్లో సుఖ, సంతోషాలు కలిగి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో అవకాశాలను కైవసం చేసుకుని విజయం సాధించాలన్నారు. ప్రతి ఇంటా సుఖ,సంతోషాలు వెల్లివిరియాలని, సిరిసంపదలు సమృద్ధిగా కలగాలని ఆకాంక్షించారు. గత అనుభవాలను నెమరు వేసుకుంటూ పొరపాట్లకు తావు లేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి పౌరునికి చేరుతూ నూతన సంవత్సరం నూతన ఆలోచనలతో ప్రతి ఒక్కరూ అభివృద్ధిలోకి రావాలని అందరి ఆకాంక్షలు నెరవేరాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు చెప్పారు.

# అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా

- మదనపల్లి లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలను అడ్డుకున్న నిర్మాణ దారులు
- పరిస్థితి ఉద్రిక్తత, భారీగా పోలీసుల మోహరింపు
- సర్వేనెంబర్ 50లో పోలీసు బందోబస్తు మధ్య నిర్మాణాలకు కూల్చివేతలు
- ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు
- శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్త్





**రాజేంద్రనగర్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి కొత్త తాండ సర్వే నెంబర్ 50 లో దాదాపు 500 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలో అప్పటి ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో పేద ప్రజలకు భూమిని పంచింది అప్పటినుండి రైతులు వ్యవసాయం చేసుకుంటుండగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకోవడంతో ప్రభుత్వ భూములలో కార్య విక్రయాలు జరిగాయి. అయితే తాజాగా ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు జరిగాయని ఫిర్యాదు రావడంతో శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ ఆదేశాలతో బుధవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, మహిపాల్ రెడ్డి నేతృత్వంలో భారీ పోలీసులతో మధ్య అక్రమ నిర్మాణాలను జెసిబిల సాయంతో కూల్చుతుండగా నిర్మాణదారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకొని రెవెన్యూ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో పరిస్థితి ఉధృతంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అందరిని చదరగొట్టారు. అనంతరం రెవెన్యూ అధికారులు నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రవీందర్ దత్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవు అన్నారు. ప్రభుత్వ భూములు అమ్మినా కొన్న చట్టరీత్యా నేరమని, ఆ క్రయవిక్రయాలు చెల్లవు అన్నారు. అక్రమ నిర్మాణాలకు కూల్చడానికి వెళ్ళిన రెవెన్యూ సిబ్బందిపై నిర్మాణదారులు అడ్డుకున్న, బెదిరించిన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన నేరుగా శంషాబాద్ రెవెన్యూ అధికార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. కూల్చి వేసిన స్థానంలో మరోసారి అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



**తాండూరు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం సంకిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన తలారి బాలచంద్రి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. సంకిరెడ్డిపల్లి సర్పంచ్ చరణ్ సింగ్ ద్వారా సమాచారం తెలుసుకున్న శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంతక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారని సర్పంచ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కృష్ణ, పాండు నాయక్, నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

# చదువుతోనే సర్వం సాధ్యం

- విజ్ఞానంతోనే ఉజ్వల భవిష్యత్తు అవగాహనకార్యక్రమం
- ఎంఈవో చంద్రప్ప, ఎస్ఐ శైలజ






**కోటపల్లి, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి) :** కోట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జిల్లా కళాజాత బృందం, షీ టీం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోట్పల్లి ఎస్ఐ శైలజ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శైలజ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని క్రమశిక్షణతో కూడిన చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో యువత , విద్యార్థులు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ చదువు మధ్యలో ఆపేయకుండా పట్టుదలతో చదవాలని కోరారు. మహిళలు , విద్యార్థినుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'షీ టీమ్స్ సేవలను, అత్యవసర సమయాల్లో డయాల్ 100 నంబర్లకు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని అవగాహన కల్పించారు అనంతరం జిల్లా కళాజాత బృందం వారు ఆటపాటల ద్వారా, ప్రదర్శనల ద్వారా మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలపై విద్యార్థులకు చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చంద్రప్ప ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గం చెరువు గ్రామ ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు



**మోమిన్ పేట డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** దుర్గం చెరువు గ్రామ ప్రజలకు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లచ్చువ్వొల్ల లావణ్య మోహన్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన సంవత్సరం అందించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, రాబోయే కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి మరియు సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కంటోన్మెంట్ క్రీడాకారులకు సిఎస్ఏబి అండగా ఉంటుంది: జంపన ప్రతాప్



**బోయినపల్లి, డిసెంబర్ 31. (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ప్రాంత క్రీడాకారుల అభివృద్ధికి, వారి ప్రతిభను వెలికితీయడానికి కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ బోయినపల్లి (సిఎస్ఏబి) ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అసోసియేషన్ చీఫ్ ప్యాట్రాన్ జంపన ప్రతాప్ అన్నారు. తెలంగాణ అమెచ్యూర్ రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి 7వ సర్దార్ వల్లభాయ్ పటేల్ మెమోరియల్ రెస్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో కంటోన్మెంట్ బోయినపల్లి కంసారి బజార్కు చెందిన భారత్ కుమార్ 74 కిలోల విభాగంలో ప్రథమ స్థానంతో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం బోయినపల్లి ప్లే గ్రౌండ్లో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపన ప్రతాప్, గోల్డ్ మెడల్ సాధించిన భారత్ కుమార్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, %్బఇజుఔ% ద్వారా ఎంతోమంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. క్రీడాకారుల ప్రోత్సాహానికి 'ఒలింపిక్ జోష్' పేరిట పాఠశాల క్రీడలు, వాలీబాల్, రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్లు సహా వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో జాతీయ స్థాయి క్రీడలను కూడా ఇక్కడే నిర్వహించామని, వచ్చే నెలలో పాఠశాల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం, సహకారం అందిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రభుకుమార్ గౌడ్, సత్యనారాయణ, జైరాజ్, స్టాన్లీ, రెస్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, జంపన రవి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రేమ, శాంతితో మసలుకోవాలి : జంపన ప్రతాప్



**బోయినపల్లి, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) :** గత సంవత్సరం అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వంతో మసలుకోవాలని ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డ్ అసోసియేషన్ వైస్ చైర్మెన్ జంపన ప్రతాప్ సూచించారు. న్యూ ఇయర్ను పురస్కరించుకొని న్యూ బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద జెపి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన వేడుకల్లో జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరు న్యూ ఇయర్ విషెస్ తెలుపుకుంటూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కలలు సాకారం కావాలని, ప్రతి అడుగు విజయ తీరాలకు చేరాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సేవా భావన మరింత పెరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంపన రవి, వరప్రసాద్, శశి, బండి శ్రీనివాస్, వాసు గౌడ్, సాయిబాబా యాదవ్, కరణ్ సింగ్తో పాటు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ప్రభుకుమార్ గౌడ్, స్టాన్లీ, సత్యనారాయణ, జైరాజ్, ముకేశ్ యాదవ్, చోటు, మౌలా యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ మండలంలో మృతురాలి కుటుంబానికి ₹2 లక్షల బీమా చెక్కు పంపిణీ

బీర్ పూర్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి): అనారోగ్యంతో మరణించిన బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన ఆడెపు సుజాత (45) కుటుంబానికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద మంజూరైన రెండు లక్షల రూపాయల బీమా చెక్కును బుధవారం అందజేశారు. గత కొద్దిరోజుల క్రితం ఆడెపు




జ్ఞానేశ్వర్ భార్య సుజాత అనారోగ్య సమస్యలతో మరణించారు. ఆమె పేరు మీద ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా ఉండటంతో, సారంగాపూర్ సీ.ఎఫ్.ఎల్ ఆఫీసు సిబ్బంది విజయ్ కుమార్, వనజ మరియు సౌజన్యలు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. బ్యాంక్ మేనేజర్ విక్రమ్ సహకారంతో క్లెయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయించి, ₹2,00,000/– విలువైన చెక్కును నామినీకి అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సామాన్యులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వ బీమా పథకాలు ఎంతగానో దోహద పడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, గ్రామస్థులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 31,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ లో శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులకు,తల్లిదండ్రులకు రోడ్డు భద్రత గురించినియ మాల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నియమాలు పాటించాలని సీట్ బెల్ట్, ధరించాలని హెల్మెట్,






ధరించడం మద్యం సేవించి వాహనం నడపరాదు అతివేగంగా వాహనం నడపకూడదని, సిగ్నల్స్ పాటించాలని తెలియజేశారు. ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివరించారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి ప్రిన్సిపాల్ జ్యోతి, ఫిరోజ్, జానకిరామ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

బుగ్గారం డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): బుగ్గారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, వెల్గొండ సర్పంచ్ నీలం నందిని సంతోష్, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, చిన్నాపూర్ సర్పంచ్ గట్టు శారద గంగన్న, సందయ్యపల్లె సర్పంచ్ గాదె మహేష్,జంగ లావణ్య శ్రీనివాస్, బండ్ర అంజి, గజ్జెల విజయ్,చట్ట శ్రీనివాస్,మ్యాకల వెంకటేశ్, తాండ్ర సత్యనారాయణ రావు,కొండపల్లి సంతోష్ రావు, గాదె తిరుపతి,కోడిమ్యాల రాజన్న,కస్తూరీ మల్లేష్, కుంట మహేష్, నంది తిరుపతి, సమిత్, తాడెపు లింగన్న, మాసర్తి నర్సయ్య, దసర్తి పోసన్న, పోనకంటి కైలాసం, పరుమాల సత్తన్న, నక్క శంకర్, గజ్జెల జనార్ధన్, కుంటాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసిన నూతనంగా నియామకమైన ఆరోగ్యశాఖ అధికారి సుజాత

జగిత్యాల టౌన్, డిసెంబర్ 31,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా ఆరోగ్యశాఖ అధికారిగా నియామకమైన సుజాత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.ఈ



కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ ఉన్నారు

# కల్లెడ చిన్నారులకు అండగా నిలిచిన మానవత్వం

### -సత్యసాయి సేవా సమితి సేవలు ఆదర్శనీయం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 31,ప్రజాజ్యోతి జగిత్యాల రూరల్ కల్లెడ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ముగ్గురు చిన్నారుల దుస్థితి ప్రతి ఒక్కరి హృదయాలను కదిలిస్తోంది. ఈ విషాద ఘటనపై స్పందించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తూ ఆ చిన్నారులకు భరోసా కల్పించింది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు వెంటనే కల్లెడ గ్రామానికి చేరుకొని, పిల్లల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ మాజీ సర్పంచ్ గంగాధర్‌ను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకున్న అనంతరం, ప్రస్తుతం వృద్ధులైన అమ్మమ్మ, తాతయ్య పిల్లలను చూసుకుంటున్నారని గుర్తించారు. గ్రామ పెద్దలు, బంధువులు కలిసి త్వరలోనే పిల్లలను ప్రభుత్వ హాస్టల్‌లో చేర్చడంతో పాటు వారి పేరుతో బ్యాంకు ఖాతా ప్రారంభించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వెంటనే స్పందించి, భక్తుల సహకారంతో తక్షణ సాయం అందించింది. ఒక నెలకు సరిపడే 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, పిల్లలకు అవసరమైన స్నాక్స్, దుప్పట్లు అందజేశారు. అంతేకాకుండా పిల్లల చదువు బాధ్యతను కూడా సంస్థ స్వీకరిస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే భక్తుల సహకారంతో సమకూరిన సుమారు రూ.35 వేల మొత్తాన్ని పిల్లల పేరున బ్యాంకు



ఖాతా తెరిచి ఎఫ్‌డీ రూపంలో భద్రపరచనున్నట్లు తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి అనేక మంది దాతలు స్పందించి తమ వంతు సహకారాన్ని అందించారు. మంచిర్యాలకు చెందిన ఎల్ఐసీ ఏజెంట్ పురుషోత్తం రూ.5,000 విరాళం అందించగా, దుబాయ్‌లో నివసిస్తున్న సారంగాపూర్ వాసి చుక్క అంజి రూ.2,001 విరాళం అందించారు. కోరుట్ల మండలం మాదాపూర్ తపాల కార్యాలయంలో పనిచేస్తున్న అహోబిలం సుష్మ రూ.516 విరాళం అందించారు. సారంగాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు ఏలేటి రాజేశ్వర రెడ్డి రూ.1,111 సహాయం చేయగా, వరంగల్‌కు చెందిన బోదె హిందు రెడ్డి రూ.2,000, సారంగాపూర్‌కు చెందిన సూర కోటేశ్వర్ రెడ్డి రూ.1,000, మహబూబాబాద్ కు చెందిన చోళ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ సాగర్ 2 వేలు, రామిడి తిరుపతిరెడ్డి 3000 విరాళంగా అందించారు. ఇదే సమయంలో జగిత్యాలకు చెందిన ప్రముఖ పిల్లల వైద్యులు, అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించి తన ఆసుపత్రి సిబ్బందిని గ్రామానికి పంపించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలింపజేశారు. అవసరమైన నిత్యావసరాలు అందించడంతో పాటు, భవిష్యత్తులో కూడా వైద్య సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, ఉత్తూరి గంగాధర్, ఠాకూర్ నారాయణ్ సింగ్, పిప్పరి రాజేందర్, వంగల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనాథలైన చిన్నారులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరిపై భగవాన్ శ్రీ సత్యసాయి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని సేవా సమితి సభ్యులు ప్రార్థించారు.ఈ సంఘటన మరోసారి సమాజంలో మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించింది.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

### - కోరుట్ల సీఐ సురేష్ బాబు హెచ్చరిక

కోరుట్ల, డిసెంబర్ 31 ప్రజాజ్యోతి నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు చేపడతామని అనలైజర్ ద్వారా మద్యం సేవించారా లేదా అన్నది పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకల సమయంలో నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే అది కేవలం నేరమే కాకుండా నిబంధనలు ఉల్లంఘించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా చట్టపరమైన చర్యలు తప్పవని, అవసరమైతే వాహనాలను సీజ్ చేయడం, కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు అలాగే యువత ముఖ్యంగా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, వేడుకల మత్తులో చట్టాన్ని ఉల్లంఘించకుండా తమ






ఆయన హెచ్చరించారు. కోరుట్ల పట్టణంలోని నంది చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి బ్రెత్ ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు జరగాలన్న ఉద్దేశంతోనే ఈ తనిఖీలు చేపట్టామని తెలిపారు. ట్రాఫిక్ కుటుంబ సభ్యులు, సమాజ భద్రతను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఎస్ఐ చిరంజీవి, ఆర్ఎస్ఐ మనీష్ లు పోలీస్ సిబ్బంది గట్టు శ్రీనివాస్, ఎల్లయ్య, సంజీవ్, నవీన్ లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన జడ్పిహెచ్ఎస్ బాయ్స్ విద్యార్థులు

### చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి - పుస్తకాలకు దగ్గర కండి

### ఎస్సై నందిరెడ్డి నరేష్ రెడ్డి

చొప్పదండి, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ విద్యార్థులు బుధవారం స్థానిక చొప్పదండి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఎస్సై నందిరెడ్డి నరేష్ రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పుస్తకాలతో స్నేహం చేయాలని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలుఅధిరోహించవచ్చన్నారు.విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు.అమ్మాయిల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే నిర్భయంగా సే నో చెప్పాలన్నారు.ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.అమ్మాయిల అబ్యూజ్ కు సంబంధించిన విషయాన్ని స్నేహిత బాక్సులో వేయాలని,అట్టి విషయంలో రాసిన వ్యక్తి పేరు బయటకు రాకుండా గోప్యంగా ఉంచుతామన్నారు.ఆన్లైన్ మోసాలకు గురవుతున్న వారిలో విద్యార్థులు కూడా ఎక్కువగా ఉంటున్నారని, అపరిచిత ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయొద్దన్నారు.




బ్యాంకు అకౌంట్ నెంబర్,సీక్రెట్ పాస్వర్డ్స్ ఇతరులకు షేర్ చేయొద్దన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం జలీల్,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,పిడి కృష్ణ, ఉపాధ్యాయులు షరీఫ్, పద్మ,సుధారాణి,శారద,ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్ లు సుమ,శేఖర్ లు పాల్గొన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

చొప్పదండి, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామ పరిసరాలలో పెద్దపులి అడుగులు కనిపించాయని, ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు కోరారు. రైతులు తమ పొలాల నుండి సాయంత్రం ఐదు లోపు ఇళ్లకు వెళ్లాలని, ఉదయం 7 గంటల లోపు తమ పొలాలకు రావద్దని సూచించారు. పెద్దపులి వల్ల ఏదైనా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగితే తమకు తెలియజేయాలని, తగిన నష్టపరిహారం లభిస్తుందని తెలిపారు. నష్టం జరిగిన తర్వాత విచారించడం కంటే ముందే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

## కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తాం

### ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు
### సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకే టిక్కెట్లు
### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 31( ప్రజాజ్యోతి) రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు తన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. టిక్కెట్ల విషయంలో పైరవీలు, మొహమాటాలకు తావులేదని, సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం బీజేపీ టిక్కెట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. టిక్కెట్ల కోసం టిక్కెట్ల కోసం, ఇతరత్రా విషయాల్లో గొడవలకు దిగే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని, వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులను కోరారు. టిక్కెట్లు రాలేదనే కోపంతో పార్టీని వదిలివెళ్లాలనుకునే వారి రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వ



పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరేయడమే బీజేపీ ముందున్న లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు..మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కరీంనగర్ లోని త్రిధా హోటల్ లో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లోని పట్టణ, జోన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో 'మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం' నిర్వహించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ తనతోపాటు తన కుటుంబ సభ్యులకు ఫోన్లు కూడా చేయొద్దని, ఎవరైనా ఒత్తిడి తెస్తే వాళ్లకు వచ్చే టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు. టిక్కెట్ ఆశించడంలో తప్పు లేదని, గెలవలేని పరిస్థితి ఉన్నప్పుడు అర్థం చేసుకుని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. టిక్కెట్లు రాకపోయినా పార్టీ పరంగా, నామినేటెడ్ పోస్టుల పరంగా వారికి న్యాయం చేస్తామన్నారు. ఈసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువ మంది నామినేటెడ్ పోస్టులు దక్కేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా మేనని, రాజకీయ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని సూచించారు. తనకు పార్టీ గెలుపు, పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. బ్లాక్ మెయిల్ కు బెదిరింపులకు బండి సంజయ్ లొంగే రకం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో.జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో అంగన్వాడి భవనానికి భూమి పూజ.....

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపెల్లి లో ఉపాధి హామీ (ఈజీఎస్ )నిధుల ద్వారా అంగన్వాడి భవనానికి నిధులు మంజూరి అయినాయి.



బుధవారం రోజు గ్రామపంచాయతీ పాలకవర్గము ఏఎంసీ చైర్మన్ సహారా బేగం మరియు గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ వార్డు సభ్యులు కలిసి భవనానికి భూమి పూజ చేశారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం


### సన్మాన గ్రహీత సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్

మంథని, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని సర్పంచ్ యాదవ్



తెలిపారు. మండలంలోని కన్నాల గ్రామంలో సర్పంచ్ గట్టయ్యను అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు మరియు మర్యాదపూర్వకంగా కలిసి ఆ సందర్భంగా శాలువాతో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ను సన్మానించారు. కార్యక్రమంలో మండల అంగన్వాడీ సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసుకుల ప్రశాంత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు

## వేములవాడ ఎస్ ఆర్ ఆర్ ఆసుపత్రి లో పనిచేయు ల్యాబ్ టెక్నిషన్ అనారోగ్యం తో మృతి.



వేములవాడ డిసెంబర్,31:ప్రజ జ్యోతి. కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామం కు చెందిన బురుగుల. నరేందర్. గత 10సంవత్సరాలు గా వేములవాడ పట్టణం లోని ఎస్ ఆర్ ఆర్ ఆసుపత్రి నందు లాబ్ టెక్నిషన్ గా పని చేయుచున్నాడు. చాలా రోజులు నుండి అనారోగ్యం తో బాధపడుతున్నడు.బుధవారం మృతి చెందడు. మృతునికి వృద్ధులు అయిన తల్లి,తండ్రి,భార్య, ఒక కూతురు. ఉన్నారు. ఇతని ఆర్థిక పరిస్థితి బాగాలేదు. అందువల్ల అతనికి ఎవ్వరు అయిన దాతలు ఆర్థిక సహాయం చేయాలని అతని కుటుంబ సభ్యులు కోర్తున్నారు

## హన్మాజిపేట్ :ఈవి చిరుతపులి పదముద్రలే.

వేములవాడ డిసెంబర్, 31: ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట్ గ్రామ శివారు లోని రైస్ మిల్లు వెనుక భాగంలో ని వరి మడిలో ఏదో కాలి ముద్రలు రైతులు కు



కనిపించగా. ఇట్టి విష్యంను రైతులు ఫారెస్ట్ అధికారులు కు తెలియ జేయగా. ఫారెస్ట్ అధికారి ఎఫ్ ఆర్ ఓ మమ్మద్ ఖాలీలోద్దీన్ అవి చిరుత పులి ముద్రలేనని స్పష్టంచేశారు. రాత్రి పూట అటవీ లేదా పంట పొలాల్లోకి వెళ్ళవద్దుఅనిచెప్పారు. రైతులు, ప్రజలు ఆందోళన చెందు చున్నారు.

## గంగారం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: మధుబాబు



సత్తుపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి) గంగారం గ్రామ ప్రజలకు గత సంవత్సరం ముగిసిన సందర్భంగా రాబోయే నూతన సంవత్సరానికి, గంగారం గ్రామ అధినేత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకట రామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం సందర్భంగా, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని, గడిచిన సంవత్సరం కంటే ఈ 2026 సంవత్సరం ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని, ఆర్థికంగా నిలబడాలని, ప్రతి ఇంట చిరునవ్వుతో ఉండాలని, గ్రామ ప్రజలందరికీ, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,నూతన పాలకవర్గానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: ఏఎంసి ఆనంద్



సత్తుపల్లి, డిసెంబర్31(ప్రజా జ్యోతి) సత్తుపల్లి, వేంసూర్ రైతులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజలు నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ, సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అభివృద్ధిలో ముందు ఉండాలని, గత సంవత్సరానికి,ఈ నూతన సంవత్సరం 2026 అభివృద్ధిలోనూ ముందుండాలని, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్తూరు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు సర్పంచ్, ఉప సర్పంచ్



సత్తుపల్లి, డిసెంబర్31(ప్రజా జ్యోతి) కొత్తూరు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను నూతనంగా ఎన్నికైన కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తూరు రైతులు, ప్రజలు నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ, సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అభివృద్ధిలో ముందు ఉండాలని, గత సంవత్సరానికి,ఈ నూతన సంవత్సరం 2026 అభివృద్ధిలోనూ ముందుండాలని, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గంతో కొత్తూరు గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని, నూతన సంవత్సర సందర్భంగా ఉత్తమ గ్రామపంచాయతీకి పాలకవర్గం అందరి తరపున కృషి చేస్తామని, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రకాష్ నగర్ తాగునీటి బాధను తీర్చిన మధుబాబు

- ప్రత్యేక ట్రాన్స్ ఫరం ఏర్పాటు చేసిన మధుబాబు



సత్తుపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ లో గల ప్రకాష్ నగర్ కాలనీవాసులు గత ప్రభుత్వ హయాంలో ప్రకాష్ నగర్ లో ట్రాన్స్ఫార్మర్ లేక, విద్యుత్ అంతరాయంతోటి సాగునీరు ఇబ్బంది పడుతుండగా, గత పాలన సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వానికి రూ..2 లక్షల డిడి కడితే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచెప్పిస్తారని చెప్పటంతో, దిక్కుతోచని స్థితిలో సాగునీరు కూడా సరిగా లేక ఇబ్బంది పడ్డారు. కాలనీవాసులందరూ దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే దాన్ని ఎస్టిమేషన్ ఏర్పాటు చేయించి,ప్రత్యేకత చొరవతో కాలనీకి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచెప్పించారు. సుమారు 500 మంది ఉండే జనాభాకు తాగునీటి సౌకర్యం లేక అడపా,దడపా కరెంటు పోవడంతో నానా ఇబ్బందులకు గురయ్యారు. మధుబాబు ఈ సౌకర్యం ఏర్పాటు చేయటంతో నీటి కష్టాలు తొలగిపోయి, మంచిగా కరెంటు ఉండటం, వలన కాలనీవాసులంతా ఆనందం వ్యక్తం చేశారు. మంచి నాయకుడిగా,ఇంకా మంచి సేవలు చేయాలని దేవుడు ఆ కుటుంబానికి మంచి ఆరోగ్యం అష్టైశ్వర్యాలు అందించాలని ప్రతి ఒక్కరూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశవరావు, కావేటి అప్పారావు,బత్తుల నారాయణ,బండారు మారేశ్వర రావు, బెజవాడ శ్రీనివాసరావు,కోటమర్తి జవహర్లాల్,నడ్డి రాంబాబు, దేవుళ్ళ శ్రీనివాసరావు, తుమ్మలపల్లి శ్రీను, గుంజి నాగేశ్వరరావు, నరదల నాగేశ్వరరావు, చిన్ని వెంకటేశ్వరరావు, కొత్తపల్లి కృష్ణయ్య, కోటమర్తి ఓంకారం తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు బొకేలు, శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి జిల్లా ప్రజలందరికీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్చాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని,సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ 2026 కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబం సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గంగారం బాద్ షా మధుబాబు..!

- కుల మతాలకు అతీతంగా అభివృద్ధి
- గంగారం గ్రామానికి నేను అండగా ఉన్నాను
- ప్రతి ఒక్కరి గుండెల్లో ధైర్యం నింపిన మధు
- సమస్యలేని గంగారంగా తీర్చిదిద్దటమే నా ధ్యేయం: దాసరి















సత్తుపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి) నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్క ఊరు లో, ప్రతి ఒక్క కుటుంబంలో,నేను నా కుటుంబం కోసం ఎంత సంపాదించాను, వాళ్ళ భవిష్యత్తుకు ఎంత కూడబెడితే నా కుటుంబం బాగుంటుంది అనే రోజులలో, ఆస్తులు మీద ఆస్తులు,అంతస్తులు పెంచుకొని నా ధోరణి అనేది కాకుండా మన ధోరణి, మన వాళ్లు,మన ఊరు,మన గ్రామం,ఆ గ్రామానికి మనం ఏమి చేయాలో, ఏమి చేస్తే ఊరు, ఊరిలో ఉన్న ప్రజలు సంతోషంగా ఉంటారు అనే దీర్ఘాలోచన కలిగిన మంచి మనసున్న మహారాజు గంగారం బాద్ షా గా,ప్రతి ఒక్కరి గుండెలో ఆయన చిరస్థానాన్ని సంపాదించుకొని అభివృద్ధి చేయటం,గంగారం కీర్తి ప్రతిష్టలను పెంచి, గంగారాన్ని బంగారం గా తయారు చేయుట కోసం ఆయన పడే తపన అంతా ఇంత కాదు,మాటలతోనే కాదు చేతల్లోని కూడా ఆయనకు ఆయనే సాటి అనే విధంగా గంగారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ, అభివృద్ధి ప్రదాత, అందరికీ సుపరిచితుడు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) చేసే సేవలు అంతా ఇంతా కాదు, ప్రతి నోటి నుండి వచ్చేది ఆయన మాటే అనుకుంటున్నారు అనే విషయంలో కచ్చితంగా నిజంగా నిరూపిస్తున్నారు. దాసరి కుటుంబం తరతరాల నుంచి గంగారాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం నిజంగా వారి సేవలు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయి. క్రైస్తవ దేవాలయాలు,హిందూ దేవాలయాలు,మసీదులు అన్ని కులాలకు కమ్యూనిటీ హాల్ లు, యానాదుల కుటుంబాలకు చుట్టూ ప్రహరీ కట్టించ, వరద తాకిడి లేకుండా మనోధైర్యం నింపడంతో పాటు, వరదల సమయంలో ఆపద్బాంధవుడు లాగా ఆదుకున్న యువ నాయకుడు, గ్రామంలో జలగం నగర్ 1,2, తూర్పు బజారులో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది కి గురి అవుతుంటే, మూడు బోర్లు వేపించి వారికి మంచినీటి దాహార్తిని తీర్చిన ఘనత, కరెంటు స్తంభాలు దూరంగా ఉండటంతో 150 కరెంటు స్తంభాలు ఏర్పాటు చేపించి, వాటికి వీధి దీపాలు ఏర్పాటు చేసి గంగారం గ్రామానికి వెలుగులు నింపిన మహనీయుడిగా పేరు తెచ్చుకున్నారు. బేతుపల్లి చెరువు బతుకమ్మ నిమజ్జనం కోసం ప్రజలు ఇబ్బంది పడుతుంటే బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేపించారు. గ్రామంలో కూర్చునేందుకు 400 బల్లలు, నిరుపేద విద్యార్థులకు ఉచిత చదువు, చుట్టూ ప్రక్కల పాఠశాలలకు ఉచితంగా నోట్ బుక్స్, పాఠశాల అదనపు గదులు నిర్మాణం, మసీదు సదర్ కోసం స్థలం ఏర్పాటు, కబరిస్తాన్ కు చుట్టూ ప్రహరీ, ప్రకాష్ నగర్ కాలనీలో గత 10 సంవత్సరాల నుంచి లో వోల్టే సమస్యతో ఇబ్బంది పడుతూ, మంచినీరు రాక ప్రజలు అల్లాడుతుంటే సమస్యను తెలుసుకొని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి,తాగు నీరు సమస్యను తీర్చారు. వాళ్లకు డ్రైనేజీ సమస్య,సిసి రోడ్ల సమస్యలు పూర్తిగా క్లియర్ చేసి ప్రకాష్ నగర్ కాలనీని అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత మధు బాబుకి దక్కింది. ప్రయాణికులు బస్ షెల్టర్ లేక నానా అవస్థలు పడుతుండే మెయిన్ రోడ్ లో బస్సు షెల్టర్ ఏర్పడి చేపించారు. పండగలకు పబ్బాలకు, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండే విధంగా ఆయా దేవాలయాలలో స్వీట్ బాక్సులు పంపిణీ చేపించి,ప్రతి ఒక్కరి నోములో సంతోషాన్ని చూసే ఘనతను వారికి ఏర్పాటు చేపించారు. గంగారం గ్రామానికి ఓ మంచి వ్యక్తి సర్పంచిగా కావాలని గ్రామస్తులందరూ ఎన్నుకొని సర్పంచ్ అభివృద్ధిగా నిలబెడితే వారిని గెలిపించే బాధ్యత మీది,గంగారాన్ని బంగారం లాగా మార్చే బాధ్యత నాది అనే మాట ప్రకారం గెలిచిన అతి కొద్ది రోజుల్లోనే ఇంటిగ్రేటెడ్ పంచాయతీ ఆఫీస్ కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన మరుక్షణంలోనే శరవేగంగా ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి అనుకూలంగా ఉండేందుకు అధికారులు అందరూ ఒకేచోట ఉంటే ప్రజలకు ఇబ్బంది ఉండదనే సొంత ఆలోచన తోటి, ఇంటిగ్రేటెడ్ ఆఫీసు నిర్మాణాన్ని చేపట్టారు. గ్రామంలో ప్రతిరోజు ఏమి జరుగుతుందని, కాంగ్రెస్ యూత్ సభ్యులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా ఆయన సలహాలతో మధుబాబు యూత్ ముందడుగు వేస్తుంది. చాకలి ఐలమ్మ భవనం, కమ్యూనిటీ హాల్ వంటివి గంగారం కీర్తి ప్రతిష్టలను పెంచుతున్నాయి. చాలామంది ఇంటి స్థలాలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న క్రమంలో,ఖాళీగా ఉన్న స్థలాన్ని నిరుపేదలకు ఇవ్వాలని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నారు. ఎంత సంపాదనఉన్నా ఇంకొకరికి పెట్టే మనస్తత్వం అందరికీ ఉండదు, కానీ దాసరి మధు మోహన్ రెడ్డికి మాత్రం పదిమందికి సహాయం చేసే మనస్తత్వం ఉండటంతో ప్రజాప్రతినిధులే గంగారం గ్రామస్తులు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. ఇంత మంచిగా అభివృద్ధి చేస్తుండటంతో గంగారం గ్రామస్తులంతా ఆయనను ఒక దేవుడు లాగా,ఒక అభివృద్ధి ప్రదాతగా,ఒక శ్రీమంతుడుగా,ఇంకా అభివృద్ధి చేయాలని ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని మనస్ఫూర్తిగా వారందరూ కోరుకుంటున్నారు. కులమత బేధాలు లేకుండా అందర్నీ ఒకే విధంగా,ఒకే మాట పై నడిపిస్తూ, ప్రతి ఒక్కరికి నేను ఉన్నాను అనే గుండె ధైర్యాన్ని నింపుతున్నారు. సినిమాల్లో చూసిన విధంగా సేవలకు ప్రతిరూపంగా ఆయన చేసే సేవలు చిరస్థాయికి నిలిచిపోతున్నాయి. ఇలాంటి వ్యక్తులు ఆనాటి సమాజంలో మదర్ తెరిసా లాంటి వాళ్ళనే చూశారు, అదేవిధంగా గంగారం గ్రామంలో మధుమోహన్ రెడ్డిని మాత్రమే చూస్తున్నారు. ఏది ఏమైనా గంగారం గ్రామస్తులు ఏనాడో చేసుకున్న అదృష్టం అని, ఇంకా ముందు ముందు ఇంకా అభివృద్ధి చేయాలని కోరుకుందాం.

## టెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్





కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి టెట్ పరీక్షలు అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన పరీక్షలు కావడంతో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టెట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్, అధనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యచందన,సంబంధిత శాఖల అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 2026లో 4, 5, 6, 8, 9, 11, 19, 20 తేదీలలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి 11.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.30 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షలకు మొత్తం 1017 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని కలెక్టర్ తెలిపారు, టెట్ పరీక్షల నిర్వహణ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఇందులో భాగంగా సుజాతనగర్ మండలం అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్, పాల్వంచ మండలం అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ముగ్గురు అబ్జర్వర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయాలని తెలిపారు.పరీక్షలు పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించబడతాయని , ఈ నేపథ్యంలో అన్ని కంప్యూటర్లు, నెట్‌వర్క్ కనెక్టివిటీ సక్రమంగా పనిచేసేలా ముందుగానే పరిశీలించాలని, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ఐటీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. జనవరి 3వ తేదీన మాక్ టెస్ట్‌ను అబ్జర్వర్ల పర్యవేక్షణలో నిర్వహించి, అన్ని కంప్యూటర్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా ధృవీకరించాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ నిశితంగా పరిశీలించిన అనంతరమే అనుమతించాలని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని, గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు.అభ్యర్థులకు పరీక్షా హాల్ వివరాలు సులభంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన సహాయకులను నియమించాలని సూచించారు.పరీక్షల సమయంలో మెడికల్ క్యాంపులు సిద్ధం చేసి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని సంబంధిత అధికారులను సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ముందుగానే జనరేటర్లు, ఇన్వర్టర్లు అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని తెలిపారు.పరీక్ష ప్రారంభానికి ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంటన్నర ముందే చేరుకోవాలని, పరీక్ష సమయానికి 10 నిమిషాల ముందే గేట్లు మూసివేయాలని తెలిపారు. ఒకసారి గేట్లు మూసిన తరువాత ఎవరికీ లోపలికి అనుమతి ఉండదని, అలాగే పరీక్ష సమయం పూర్తయ్యే వరకు ఎవరినీ బయటకు అనుమతించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇన్విజిలేటర్లు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేదా లోపాలు తలెత్తితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.టెట్ పరీక్షలు ప్రశాంతంగా, నిర్వహించే దిశగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, అనుబోస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దయాకర్ రావు, అబ్జర్వర్లు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే రాగమయి

- బొకేలు, శాలువాలు వద్దు



సత్తుపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి) సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం మనందరం క్షేమంగా,అభివృద్ధిలో ముందు ఉన్నామని, నేటి నూతన సంవత్సరం 2026 ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో అభివృద్ధి బాటలో ముందు ఉండాలని, ఇంకా,ఇంకా అభివృద్ధి చెందాలని, విద్యార్థులు, రైతులు,ప్రజలు నూతన సంవత్సర సందర్భంగా మంచి గోల్ ఫిక్స్ చేసుకొని, చదువులో,పంటలలో,వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందాలని,ఉద్యోగాలు సంపాదించాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. మాకు శుభాకాంక్షలు తెలియజేయాలి అనుకునేవారు బొకేలు,శాలువాలు తీసుకురావద్దు అని, చదువుకునే చిన్నారులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్,పెన్నులు, బ్యాగులు, కంపాస్ లు, ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిల్,దుప్పట్లు తీసుకొని రావాలని, ఏదైనా పదిమందికి ఉపయోగపడేలా ఉండాలని అదేవిధంగా, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు జనవరి 3వ తేదీన 10 మందికి ఉపయోగపడే వాటిని తీసుకురావాలని, నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలంటూ ఆమె మనస్ఫూర్తిగా కోరినారు.

# 2026లోనైనా మంచి పాలన అందించండి

**2026లో అందరికీ మంచిగా ఉండాలి**

**ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలి**

**కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత ఖర్గే**



కొత్త ఏడాది సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. 2025లో బీజేపీ పాలనలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచించారు.బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఖర్గే, " 2026లో అందరికీ మంచిగా ఉండాలి. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి" అని అన్నారు. అయితే అదే సమయంలో 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర వేడుకల ముందు రోజు ఎక్స్ వేదికగా ఖర్గే సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అందులో ఉపాధి హామీ, ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ఎన్నికల ప్రక్రియ, అంతర్జాతీయ వ్యవహారాలు సహా మొత్తం 14 అంశాలను ప్రస్తావిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 2025లో ఉద్యమించిన రెండు ప్రధాన అంశాలు–ఎంఎన్ఆర్ఈజీఏ , ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణ విషయాలను గుర్తు చేశారు.దేశంలో పేదల పని చేసే హక్కును, ప్రజల ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఎంఎన్ఆర్ఈజీఏను రద్దు చేసి కొత్త చట్టం తీసుకురావడం ద్వారా కోట్లాది పేదల జీవనాధారాన్ని దెబ్బతీశారని అన్నారు. అలాగే సరైన సన్నాహాలు లేకుండా, బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వకుండా చేపట్టిన ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వల్ల లక్షలాది మందికి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు. ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం, 2025పై కూడా ఖర్గే అభ్యంతరం తెలిపారు. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ రోజులు 100 నుంచి 125కి పెంచినప్పటికీ, మహాత్మా గాంధీ పేరు తొలగించడం, కేంద్ర– రాష్ట్రాల మధ్య 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం పెంచుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది. ఆర్థిక అంశాలపై కూడా ఖర్గే తీవ్రంగా స్పందించారు. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే చరిత్రలో తొలిసారిగా 91 మార్కును తాకిందని గుర్తు చేశారు. రూపాయిని నిలబెట్టేందుకు ఆర్బీఐ 32 బిలియన్ డాలర్లు విక్రయించినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయని, టాప్ 1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. యువ నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరిందని, పేపర్ లీక్ మాఫియా ఇంకా కొనసాగుతూనే ఉందని విమర్శించారు.అంతర్జాతీయ అంశాలపై కూడా ప్రధాని మోదీపై ఖర్గే పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు వేశారు. భారత్– పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని పలుమార్లు చెప్పారని, తాజాగా చైనా కూడా అలాంటి ప్రకటనలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ విషయాలపై ప్రధాని మోదీ మౌనం పాటిస్తున్నారని విమర్శించారు.మణిపూర్ పరిస్థితి, ద్రవ్యోల్బణం, జీఎస్టీ, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, ఢిల్లీతో పాటు ఉత్తర భారతంలో వాయు కాలుష్యం, పర్యావరణ నాశనం వంటి అంశాలను కూడా ఖర్గే తన ఎక్స్ పోస్టులో ప్రస్తావించారు. "2025లో కూడా బీజేపీ దోపిడీ, అవినీతి, చెడు పాలన దేశ ప్రజలపై భారంగా నిలిచాయి"అని వ్యాఖ్యానించారు.

## అసలు దుర్యోధన, దుశ్శాసన మమతాయే

### మండిపడ్డ బిజెపి నేత సంబిత్ పాత్ర

కోల్‌కతా,డిసెంబర్31(ప్రజాజ్యోతి): కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ అధినేత్రి బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అదృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది అమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను తృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు.

బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. పెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.

## 2025 సంవత్సరానికి శుభం కార్డు

### లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబై,డిసెంబర్31(ప్రజాజ్యోతి): గత నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో రోజును ముగించాయి గత సెషన్ ముగింపు (84, 675)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 100 పాయిట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజుంతా అదే జోష్‌ను కొనసాగించింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభపడి 85, 437 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 545 పాయింట్ల లాభంతో 85, 220 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 190 పాయింట్ల లాభంతో 26, 129 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో హిందుస్థాన్ పెట్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సెయిల్, బీపీసీఎల్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. వోడాఫోన్ ఐడియా, హిందుస్థాన్ జింక్, పీబీ ఫిన్‌టెక్, టీసీఎస్, కెఫిన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 410 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 570 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

## కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

### డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రేడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హై పబ్లు, ఫైవ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

### మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి



హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

## నిమెసులైడ్ మందులను ప్రజలు వాడొద్దు

### 100 ఎంజీ కంటే ఎక్కువ మోతాదు ఉంటె వాడొద్దు

### ప్రత్యామ్నాయ మందుల కోసం వైద్యులను సంప్రదించాలి

### కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశాలతో డ్రగ్స్ కంట్రోల్ అప్రమత్తం

నిమెసులైడ్ 100 ఎంజీ కంటే ఎక్కువ మోతాదులో ఉన్న మందులను ప్రజలు వాడొద్దని తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ బుధవారం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ మందుల తయారీ, విక్రయం మరియు పంపిణీని దేశవ్యాప్తంగా నిషేధిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోనూ ఈ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిమెసులైడ్ అనేది నొప్పి నివారణకు వాడే నాన్–స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్. అయితే ఇది కాలేయం (లివర్) పై విషపూరిత ప్రభావం చూపడంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కారణమవుతోందని ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు సంప్రదింపుల అనంతరం, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్–1940లోని సెక్షన్ 26ఏ కింద ఈ అధిక మోతాదు మందులను నిషేధించారు. కేవలం అధిక మోతాదు మందులకే ఈ నిషేధం వర్తిస్తుందని, తక్కువ మోతాదు ఫార్ములేషన్లు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ తరహా మందులు వాడుతున్న రోగులు తక్షణం వాటిని ఆపేయాలని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసిం సూచించారు. సురక్షితమైన ప్రత్యామ్నాయ చికిత్స కోసం అర్హులైన వైద్యులను సంప్రదించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిషేధిత మందులను కొనుగోలు చేయవద్దని, ఇళ్లలో నిల్వ ఉంచుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మార్కెట్ నుంచి ఈ మందులను పూర్తిగా తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ బ్రాండ్లను విక్రయించే ఫార్మా కంపెనీలు తక్షణం ఉత్పత్తిని నిలిపివేసి, మార్కెట్లో ఉన్న స్టాక్‌ను వెనక్కి పిలిపించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఈ మందులు విక్రయిస్తున్నట్లు గమనిస్తే సమీపంలోని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ లేదా డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.




## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు..

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే తీపికబురు అందించింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం అదనంగా మరో 11 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కాకినాడ, వికారాబాద్, పార్వతీపురం, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య రాకపోకలు సాగిస్తాయని అధికారులు వెల్లడించారు. ప్రధానంగా కాకినాడ టౌన్–వికారాబాద్ (07186, 07460), వికారాబాద్–కాకినాడ టౌన్ (07185, 07187) మార్గాల్లో రైళ్లు నడవనున్నాయి. అలాగే వికారాబాద్–పార్వతీపురం (07461), పార్వతీపురం–వికారాబాద్ (07462), పార్వతీపురం–కాకినాడ టౌన్ (07463), సికింద్రాబాద్–పార్వతీపురం (07464, 07465) మధ్య కూడా సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లలో ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయని, ఇప్పటికే రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయని రైల్వే శాఖ తెలిపింది. మరోవైపు విజయవాడ మీదుగా కూడా పలు ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. విశాఖపట్నం–చర్లపల్లి (08511) స్పెషల్ రైలు జనవరి 10, 12, 17, 19 తేదీల్లో సాయంత్రం 5.30 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.15కు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 11, 13, 18, 20 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. ఇక అనకాపల్లి–వికారాబాద్ ప్రత్యేక రైలు (07416) జనవరి 18న రాత్రి 9.45కు బయలుదేరనుంది. పండుగకు ప్రయాణికుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మరోవైపు తెలుగు లోగిళ్లలో అతిపెద్ద పండగ సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ (టీజీఎస్ ఆర్టీసీ) శుభవార్త చెప్పింది. ఇప్పటికే రైళ్లలో రిజర్వేషన్లు దొరక్క, రెగ్యులర్ బస్సులు నిండిపోవడంతో ఇబ్బంది పడుతున్న వారి కోసం ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. ముఖ్యంగా హైదరాబాద్ శివారు ప్రాంతాలైన బీహెచ్‌ఈఎల్, మియాపూర్ వైపు నివసించే వారి సౌకర్యార్థం బీహెచ్‌ఈఎల్ డిపో నుంచి ఏపీకి స్పెషల్ సర్వీసులను ప్రకటించింది. బీహెచ్‌ఈఎల్ డిపో (ఆర్సీపురం) నుంచి ఏపీలోని పలు జిల్లాలకు ఈ ప్రత్యేక బస్సులు నడవనున్నాయి. ఈ బస్సులు ఆర్సీపురం నుంచి బయలుదేరి మియాపూర్, కేపీహెచ్‌బీ, ఔటర్ రింగ్ రోడ్ మీదుగా వెళతాయి. ఇవి ప్రధానంగా విజయవాడ, గుంటూరు, చీరాల, రాజమండ్రి, అమలాపురం, కాకినాడ, నర్సాపురం, విశాఖపట్నం, పోలవరం తదితర ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తాయని బీహెచ్‌ఈఎల్ డిపో మేనేజర్ సుధా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీసులు జనవరి 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. ప్రయాణికులు ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు. రద్దీని బట్టి అదనపు బస్సులను పెంచేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ స్పెషల్ బస్సులకు సంబంధించిన పూర్తి వివరాలకు 9959226149 నెంబరును సంప్రదించవచ్చు. ప్రస్తుతం ప్రైవేట్ ట్రావెల్స్ టికెట్ ధరలు విమాన చార్జీలతో పోటీపడుతున్న తరుణంలో ఆర్టీసీ కల్పిస్తున్న ఈ తక్కువ ధర సదుపాయాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.




## పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

### విభజన చట్టం ప్రకారం వస్తువుల పంపిణీ

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం –2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్ పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది. కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. పురాతన వస్తువుల విభజన కోసం తెలంగాణ రాష్ట్ర కమిటీలతో కొత్తగా ఏర్పాటైన కమిటీ సమావేశం కానుంది. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. పురాతన వస్తువులను రాష్ట్రానికి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్ర పరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967